# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 24 | సంచిక - 94 | హైదరాబాద్ | శనివారం 09-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00





## ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

- బండి సంజయ్ పై కేటీఆర్ ఫైర్

## నేటి భారతం...

పొట్ట గడవక జీవనోపాధి కోసం కష్టపడి
పని చేసేవారిని కార్మికులు అంటారు..
కానీ బాల్యంలోనే ఈ విధంగా పని చేసి
ఆకలి తీర్చుకునే వారిని బాల కార్మికులు అంటారు..
చదువుకోవాల్సిన తరుణంలో తమ చిట్టి చిట్టి చేతులతో
మోయలేని బరువైన పనులు చేస్తూ..
కర్మాగారాల్లో.. అనారోగ్యం కొనితెచ్చే పరిస్థితుల్లో
బ్రతుకునీడుస్తున్న రేపటి పౌరులు అని
పిలవబడుతున్న పసిమొగ్గల భవితవ్యం
బుగ్గిపాలవుతోంది..
ఒక్కసారి ఆలోచించండి.. సంపన్నులు
తమ పిల్లలకు కొనిచ్చే ఒక్క డ్రెస్ కు ఖర్చుపెట్టే డబ్బుతో పదిమంది
పిల్లల కడుపు నిండుతుంది.. భూమ్మీద జన్మించిన ప్రతి ఒక్కరికీ
బ్రతికే హక్కును కల్పించి మహనీయులు అవ్వండి..

– బోయినపల్లి రమణా రావు, సీనియర్ జర్నలిస్ట్



## జాతికి సవాలు విసురుతున్న..
# బాలకార్మిక వ్యవస్థ...

అలాగే ఇలాంటి దుర్మార్గపు పనులను ప్రభుత్వాలు ఎందుకు నిరోధించలేకపోతున్నాయని కూడా ప్రశ్నిస్తున్నారు.. బెగ్గింగ్ మాఫియా, స్మగ్లింగ్, దొంగతనాలు ఇలాంటి సంఘ విద్రోహ చర్యల వెనుక పసి పిల్లలను ఉపయోగించే దారుణ మారణ హోమంలో కొందరు అవినీతి రాజకీయ నాయకులు, బడా బడా పారిశ్రామిక వేత్తలు, సంఘంలో పెద్ద మనుషులుగా చలామణీ అయ్యేవారు కూడా భాగస్వాములు అవుతున్నారన్నది భయంకర వాస్తవం.. అందుకే ఎన్ని ఆటంకాలు ఎదురైనా " పసి మొగ్గలను వసివాడనీయకుండా కాపాడే గురుతర బాధ్యతను తమ భుజాలమీదకు ఎత్తుకుంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "

- బాల కార్మిక నిర్మూలనకు ఎన్ని చట్టాలు తెచ్చినా ఫలితం శూన్యం..
- సామాన్య, దిగువ మధ్యతరగతి కుటుంబాలలో ఆర్థిక సమస్యలు కారణం..
- తల్లి దండ్రులు లేని అనాధ బాల, బాలికల పరిస్థితి అగమ్యగోచరం..
- కొందరు అక్రమ రవాణా వ్యాపారాల కోసం బాల కార్మికులను ప్రోత్సహిస్తారు..
- సరైన విద్య లేకపోవడంతో సమాజంలో కంటకులుగా మారుతున్న పిల్లలు..
- కొందరు సమాజ సేవకులు, సంఘాలు తమవంతు ప్రయత్నం చేస్తున్నారు..
- తల్లి దండ్రుల అత్యాశ కూడా ఒక ప్రధాన కారణమైపోతోంది..
- ఊహ తెలియని వయసులోనే నరకయాతన పడుతున్న చిన్నారులు..
- పిల్లలైతే పెద్దగా జీత భత్యాలు ఇవ్వాల్సిన అవసరం లేదు..
- యాజమాన్యం తప్పు చేసినా, కఠినంగా వ్యవహరించినా ప్రశ్నించలేరని ధైర్యం..
- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం.. రేపటి అద్భుత ప్రపంచాన్ని వారికి కానుకగా ఇద్దాం..
- బాల కార్మికులకు ఒక అందమైన జీవితాన్ని ఇవ్వాలని కంకణం కట్టుకుని
- పోరాటం సాగిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

12లో



## టాప్ 10 సురక్షిత నగరాలు..
## హైదరాబాద్ కు దక్కని చోటు

- ప్రపంచంలోని సురక్షిత దేశాలు, నగరాల జాబితాను విడుదల చేసిన నంబియో సేఫ్టీ ఇండెక్స్
- సురక్షిత దేశాల జాబితాలో ఇండియాకు 67వ స్థానం
- దేశంలో అత్యంత సురక్షిత నగరంగా మంగళూరు

12లో

## అమెరికాకు భారత్ భారీ షాక్
## కీలక ఆయుధ ఒప్పందాలకు బ్రేక్!

- అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లను నిలిపివేయనున్న భారత్!
- ట్రంప్ విధించిన కొత్త సుంకాలే ప్రధాన కారణం
- దాదాపు రూ.30 వేల కోట్ల విలువైన ఒప్పందాలు పెండింగ్
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా పర్యటన రద్దు!
- భారత్-అమెరికా సంబంధాలు దశాబ్దాల కనిష్ఠానికి పతనం
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ ఆరోపణలు




## కమీషన్ల కోసమే
# కాళేశ్వరం నిర్మాణం

- ప్రతి పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకోవడమే లక్ష్యం
- బీఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

12లో



# ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు



* ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బండి సంజయ్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
* 48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్
* లేకపోతే పరువునష్టం దావా వేస్తానని తీవ్ర హెచ్చరిక
* త్వరలోనే లీగల్ నోటీసులు పంపుతామని వెల్లడి
* బండికి కనీస పరిజ్ఞానం కూడా లేదంటూ ఘాటు విమర్శలు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢిల్లీ బాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి" అని విమర్శించారు. "ఢిల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన మంత్రి పదవిని నిర్వహించడం," అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ చేస్తున్న అసత్య ప్రచారాలు ఆయన స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

## నేను పదవుల కోసం పాకులాడలేదు..

* పదవులు ఇవ్వలేదని అలిగేవాడు కార్యకర్త కాదన్న ప్రవీణ్ కుమార్
* పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పదవి ఇస్తానని రేవంత్ చెప్పారని వెల్లడి
* అధికారం లేకపోయినా కేసీఆర్ వెంట నడుస్తానని వ్యాఖ్య
* ఎంపీ కావాలని బీఆర్ఎస్ లో చేరలేదన్న ప్రవీణ్ కుమార్
* సర్వీసులో ఉంటే డీజీపీ హోదా వచ్చేదని వ్యాఖ్య

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు గుప్పించారు. పదవులు ఇవ్వలేదని అలిగేవాడు కార్యకర్త కాదని బాలరాజుకు చురకలంటించారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని చెప్పారు. తనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పదవి ఇస్తానని రేవంత్ రెడ్డి ఓ వేదికపై చెప్పారని... కానీ తాను పదవులకు ఆశ పడలేదని... కేసీఆర్ కు మాట ఇచ్చానని... అధికారం ఉన్నా లేకున్నా కేసీఆర్ వెంటే నడుస్తానని అన్నారు. అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను బీఆర్ఎస్ నుంచి ఎంపీ టికెట్ కూడా అడగలేదని... ఆ విషయం గువ్వల బాలరాజుకు కూడా తెలుసని చెప్పారు. తనకు కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ప్రవీణ్ కుమార్ కు ఇచ్చారని బాలరాజు పలు ఇంటర్వ్యూల్లో చెప్పారని... ఎంపీ కావాలని తాను బీఆర్ఎస్ లోకి రాలేదని చెప్పారు. ఏడు సంవత్సరాల ఐపీఎస్ సర్వీస్ ఉండగానే తాను ఉద్యోగాన్ని వదిలేశానని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో తన మిత్రులు డీజీపీలుగా ఉన్నారని... సర్వీసులో ఉంటే తనకు కూడా డీజీపీ హోదా వచ్చేదని చెప్పారు. డీజీపీ అయితే తనకే లాభమని... కానీ, బలహీన వర్గాల ప్రజల కోసం తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.



## రాష్ట్రానికి ఉపయోగపడే ఒక్క పనైనా చేయండి...

### బండి సంజయ్ కి జగ్గారెడ్డి కౌంటర్

* ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలన్న బండి సంజయ్
* కేసీఆర్ కుటుంబంలో ఒక్క అరెస్ట్ కూడా జరగలేదని వ్యాఖ్య
* అరెస్టులు చేయడం తమ ఉద్దేశం కాదన్న జగ్గారెడ్డి


ఫోన్ ట్యాపింగ్ కేసుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ చేత విచారణ జరిపించాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని... అయినా ఈ కేసులో ఇంత వరకు ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదని విమర్శించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కౌంటర్ ఇచ్చారు. జరిగిన అవినీతిని, తప్పులను బయటపెట్టడం తప్ప అరెస్టులు చేయడం తమ ఉద్దేశం కాదని జగ్గారెడ్డి అన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడుతూ ఇంకెంత కాలం వెళ్లదీస్తారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా పని చేసే అవకాశం వచ్చిందని... రాష్ట్రానికి ఉపయోగపడే ఒక్క పనైనా చేయాలని హితవు పలికారు. ఎవరితో ఎవరికి చీకటి ఒప్పందాలు ఉన్నాయో తెలంగాణ సమాజానికి తెలుసని అన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే ఎన్నికపై పిటిషన్.. డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. గతంలోనే కూనంనేని ఎన్నికపై దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ జలగం వెంకట్రావు సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. కాగా.. అడ్మిషన్ స్థాయిలోనే ఈ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం డిస్మిస్ చేసింది.

## క్యుములోనింబస్ ప్రభావం.. తెలంగాణలో భారీ వర్షాలు!



హైదరాబాద్: క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో ఈ ప్రభావం కొనసాగే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలైన రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, జనగామ, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు శనివారం వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మూడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇదే పరిస్థితులు 11వ తేదీ వరకు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్.. TGSRTC ఐటీఐ కాలేజీలో ప్రవేశాలకు ఆహ్వానం

హైదరాబాద్: ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్ శివారులోని హకీంపేట్‌లో TSRTC ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎనిమిది, పదో తరగతి విద్యార్హతతో మోటార్ వెహికల్ మెకానిక్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో కోర్సులు అందిస్తున్నట్లు పేర్కొంది. అర్హులైన, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 28లోగా తమ వెబ్‌సైట్‌లో http://iti.telangana.gov.in దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. వాక్ ఇన్ ఫేజ్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు మరింత సమాచారం కోసం 9100664452, 6302649844, 04069400000 ఫోన్ నంబర్లను సంప్రదించాలని టీజీఎస్ఆర్టీసీ సూచించింది. మెకానిక్ డీజిల్, వెల్డర్ కోర్సులు ఒక ఏడాది కోర్సులు కాగా.. మెకానిక్ (మోటర్ వెహికల్), పెయింట్ కోర్సులు రెండేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. వెల్డర్, పెయింటర్ కోర్సులకు ఎనిమిదో తరగతి విద్యార్హతగా నిర్ణయించారు. ఈ కోర్సులకు ఏడాదికి రూ.16,500 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.



## రాఖీ పండగ ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండ్లు

హైదరాబాద్: మహానగరంలో రాఖీ పండగ సందడి మొదలైంది. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున అక్కాచెల్లెళ్లు బయల్దేరారు. ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు కిక్కిరిసిపోయాయి. 'రాఖీ స్పెషల్' పేరుతో తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు అందిస్తోంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డీలక్స్, సూపర్ లగ్జరీ వంటి బస్సుల్లో ముందే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. దీంతో నేరుగా బస్టాండ్లకు చేరుకున్న ప్రయాణికులు తీవ్ర నిరాశ పడుతున్నారు. అదనంగా మరికొన్ని బస్సులు అందించాలని కోరుతున్నారు.



## మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు

**: మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు చెప్పారు. "ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సులతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలి" అని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది.

# వైజాగ్ లో పేకాట క్వీన్స్

విశాఖపట్టణం, ఆగస్టు 8,

కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసులు రంగంలోకి దిగారు. టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగి అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యుడే ఫిర్యాదు చేయడంతో.. నేరుగా పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలను అరెస్టు చేశారు. అయితే పేకాట ఆడుతూ మహిళలు పట్టుబడడం విశాఖలో మాత్రం సంచలనంగా మారింది.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

విజయవాడ, ఆగస్టు8,

విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "అస్ట్రామ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

# అన్నీ ఆయనే... అంతా ఆయనే...

విజయవాడ, ఆగస్టు 8,

లోకేశ్.. చంద్రబాబు వారసుడిగా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన తనను తానూ లీడర్‌గా ప్రూవ్ చేసుకునే విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఏపీకి నిధులు రాబట్టే విషయంలోనైనా..అపోజిషన్‌కు కౌంటర్ ఇవ్వడంలోనైనా..చివరికి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న వాటర్ ఇష్యూస్‌పై కూడా తన వెర్షన్ ఏంటో వినిపించి..ఆయన సెంట్రిక్‌గా చర్చ జరిగేలా చేశారు లోకేశ్.మామూలుగా అయితే పారిశ్రామిక వేత్తలతో భేటీ అయినా..సింగపూర్ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు తెచ్చినా సీఎం చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి..ఎన్ని పెట్టుబడులు తెచ్చామో..ఎక్కడెక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్‌గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్రబాబుకు బదులు లోకేశ్ ప్రెస్‌మీట్ పెట్టి..ఏపీ టు తెలంగాణ..టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ. 45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్..జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరఫున అఫీషియల్ వాయిస్‌గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్‌పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్‌ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్లు ప్రెస్‌మీట్ పెట్టేలా చేశారు. జగన్ అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు. టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరఫున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్‌తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం

# రాజన్న ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల జిల్లా

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారికి సుగంధ ద్రవ్యాలు, జలంతో మహాభ్యంగనాన్ని సువాసినిలు గావించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచార పూజలు, చతుషష్టి పూజలను వేదమంత్రాలతో అర్చకులు చేశారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి చతుషష్టి పూజలు, షోడశోపచార పూజలు జరిగాయి. అమ్మవారిని ఉదయం నుండి మహిళలు దర్శించుకుని ఓడి బియ్యం సమర్పించి, తమ కుటుంబ సభ్యులందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం మహాలక్ష్మి అమ్మవారికి షోడశోపచార పూజలు నిర్వహిస్తారు.

శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు గర్భాలయంలో ఆర్జిత సేవలు రద్దుచేసి, లఘు దర్శనానికి ఏర్పాట్లు చేశారు.

# బీబీనగర్ పిహెచ్సిని పరిశీలించిన కలెక్టర్

యాదాద్రి


యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేసారు.

డాక్టర్, సిబ్బంది విధులకు హాజరు అయ్యారా లేదా ని రిజిస్టర్ ని పరిశీలించారు. ఈరోజు ఓపి లో ఉన్న ఎంత మంది వచ్చారు అని సిబ్బంది ని అడిగారు. గత నెల లో ఎన్ని నార్మల్ డెలివరీ అయ్యాయని విచారించారు. ఈ నెలలో ఎన్ని ఈ డి డి లు ఉన్నాయి అని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రి లో నార్మల్ డెలివరీ ల సంఖ్య పెరగాలని అన్నారు.

# బస్ సర్వీస్ ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

నర్సంపేట

దుగ్గొండి మండల ప్రయాణ సౌకర్యం కోసం శుక్రవారం నర్సంపేట ముద్దనూరు టు వరంగల్ బస్ సర్వీస్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,నర్సంపేట. ముద్దనూరు



టు వరంగల్ బస్ సర్వీసు గత ప్రభుత్వ హయాంలో 2021 సంవత్సరంలొ ఆగిపోయిందని,ఈ కారణంగా దుగ్గొండి మండలంలోని ప్రయాణికులకు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది కలిగిందన్నారు.ఈ విషయాన్ని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మితో మాట్లాడి బస్సు సర్వీస్సును పుణ ప్రారంభం అయ్యేలా చేశారన్నారు.డిపో మేనేజర్ మాట్లాడుతూ,నూతనంగా ప్రారంభించిన బస్ సర్వీసును మహిళా ప్రయాణికులు,ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చుక్క రమేష్,యూత్ జిల్లా నాయకులు వేముల ఇంద్ర దేవ్,ఎక్స్ ఎంపీటీసీ బొల్లపెల్లి. రాము, నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి. రవి, నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులుగుల మాధవ రెడ్డి,23 వ డివిజన్ అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్,ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన.. పెద్ది

నర్సంపేట ఖానాపురం మండలం బుధవారం పేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన షేక్ యాకూబ్ అలీ, షేక్ జమాల్ బి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ పార్టీ బాధ్యులు,యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర రవాణా శాఖ నిర్లక్ష్యం.. వాహన దారులకు శాపం

## మన వాహనాలను 'వాహన్' డాటాబేస్‌లో చేర్చని వైనం రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తెలంగాణను పక్కన పెట్టిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 8) : రాష్ట్ర రవాణా శాఖ నిర్లక్ష్యం తెలంగాణలోని వాహనదారుల పాలిట శాపంగా మారనున్నది. టోల్ ప్లాజా ఫీజులను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాన్యువల్ టోల్‌పాస్ స్కీమ్'లో తెలంగాణ నేటికీ చేరకపోవడం రాష్ట్రంలోని వాహనదారులకు మరింత భారంగా పరిణమించనున్నది. ఈ నెల 15న ప్రారంభిచనున్న ఈ పథకంలో తెలంగాణ మినహా మిగతా రాష్ట్రాలన్నీ చేరాయి. ఈ పథకం కింద కారు, జీప్, వ్యాన్ తదితర వాణిజ్యేతర వాహనదారులు ఏడాదికి రూ. 3 వేలు చెల్లించి 'ఫాస్టాగ్' ఆధారిత టోల్‌పాస్‌ను తీసుకుంటే జాతీయ రహదారులపై 200 సార్లు టోల్-ఫ్రీ క్రాసింగ్‌లను అనుమతిస్తారు. ఆ తర్వాత 200 క్రాసింగ్‌లు పూర్తయితే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

కేంద్రం 3 నెలల క్రితమే వివరణ కోరినా..

దేశంలోని అన్ని రాష్ట్రాలు టోల్‌పాస్ పథకంలో చేరినప్పటికీ తెలంగాణ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శి వీ ఉమాశంకర్ ఈ ఏడాది మే నెలలో తెలంగాణ చీఫ్ సెక్రటరీతోపాటు రాష్ట్ర రవాణాశాఖ అధికారుల వివరణ కోరారు. తెలంగాణలోని వాహనాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'వాహన్ పోర్టల్'లోకి తీసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతులు తప్పనిసరి. ఆ మైగ్రేషన్ ప్రక్రియ తీవ్రంగా ఆలస్యమవుతున్నది. మే నెల నుంచీ గత వారం వరకూ ఎలాంటి పురోగతి లేకపోవడంతో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శి మరోసారి తెలంగాణ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. రాష్ట్రంలోని వాహనాల డాటాను 'వాహన్ పోర్టల్'కు తరలించే ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా రహదారి వినియోగదారులకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన వెసులుబాటు కల్పించేందుకు తెలంగాణ నుంచి అధికారిక జోక్యం అవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో పథకం నుంచి రాష్ట్రాన్ని పక్కనపెట్టినట్టు తెలిసింది. ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి తోడు సాంకేతిక సిబ్బంది కొరత, వాహన రిజిస్ట్రేషన్ డాటా అసంపూర్తిగా ఉండటం, పాత రికార్డులు డిజిటలైజ్ కాకపోవడం తదితర సమస్యలతో రాష్ట్ర రవాణాశాఖ సతమతమవుతున్నది. తెలంగాణలోని వాణిజ్యేతర వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులతోపాటు రిజిస్టర్లను జాతీయ రిజిస్టర్లయిన సారథి, వాహన్‌లో విలీనం చేయడం సాంకేతిక అంశాలతో కూడుకున్న అంశం.

# సిట్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వట్లేదు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్ ఆగస్టు 8

సిట్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వట్లేదని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సిట్ అధికారుల మీద తనకు నమ్మకం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు బండి సంజయ్ హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ పై తన వద్ద ఉన్న ఆధారాలను సిట్ విచారణలో సమర్పించారు. మార్గమధ్యలో ఖైరతాబాద్ హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్లు,



విచారణ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలు ఆడుతున్నాయని, ఎన్ని ఆధారాలు ఉన్నప్పటికీ మాజీ సిఎం కెసిఆర్ కుటుంబంలో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకు అప్పగిస్తే మొత్తం బయటపెడతామని సూచించారు. విచారణకు రావాలని గత నెల తనకు సిట్ నోటీసులు ఇచ్చిందని, పార్లమెంటు సమావేశాల దృష్ట్యా విచారణకు రాలేకపోతున్నట్లు చెప్పానని అన్నారు. ఇవాళ సిట్ విచారణకు హాజరై అడిగిన వివరాలు ఇచ్చానని, తన వద్ద ఉన్న రికార్డులు, ఆధారాలు సిట్ కు అందజేశానని తెలియజేశారు. కేంద్రమంత్రిగా, బాధ్యత గల పౌరుడిగా ఆధారాలు సమర్పించానని, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ను మొదట బయటపెట్టిందే తాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కు మొదటి బాధితుడిని తానే అని అన్నారు. తన కుటుంబ సభ్యులందరిపై ఫోన్లపై నిఘా పెట్టారని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

## హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత?

### మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్ ఆగష్టు 8

గత రెండు రోజుల నుంచి జిహెచ్ఎంసి పరిధిలో భారీ వర్షాలు కురువడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీనితో హిమాయత్‌సాగర్‌కు వరద ఉధృతి పెరుగుతోంది. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయికి చేరిన నీటి మట్టం పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. మూసీ పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరిక జారీ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

## పి-4 విధానాన్ని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

### కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

బద్వేలు కడప జిల్లాలో పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్,దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఖ4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.పి 4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత,ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు గుర్తించి 67% పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలువంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమిక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు.డాక్యుమెంట్సు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, ఖ4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హజరతయ్య,పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు,పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## రాఖీ వేడుకల్లో పాల్గొన్న కందుల సంధ్యారాణి

కమాన్ పూర్ భారతీయ జనతా పార్టీ రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఎనిమిదవ కాలనీలోని రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీ, 8వ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షా బంధన్ కార్యక్రమం స్థానిక ఆర్ జి -2 జనరల్ మేనేజర్, బండి వెంకటయ్య కి రామగుండము బీజేపీ ఇంచార్జి కందుల సంధ్య రాణి రాఖీ కట్టటం జరిగింది అదేవిదంగా బీజేపీ నాయకులు గోదావరిఖని టూ టౌన్ టౌన్ పోలీస్ స్టేషన్ లొని సిబ్బందికి ఒ విద్యా సంస్థ లలో విద్యార్థిని, విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, రాఖీలు కట్టి మీరు మాకు రక్ష మేము మీకు రక్షా, మనమందరం దేశానికి రక్ష అనే నినాదంతో రక్షా బంధన్ నిర్వహించడం జరిగింది.సంస్కృతి సాంప్రదాయాలకు రక్షాబంధన్ ప్రతీక అని అన్నారు.

# బీసీలపై ఒక్కసారి ప్రేమ...

హైదరాబాద్, ఆగస్టు ,

కుల రాజకీయాలు బాగా పెరిగిపోయాయి కాబట్టి ఓసీల్లో కూడా ఫలానా కులంవారి ఓట్లు ఎన్ని ఉన్నాయి, బీసీల్లో ఫలానా వర్గం వారి ఓట్లు ఎన్ని ఉన్నాయనే లెక్కలు బయటకు తీసిమరీ గెలుపు లెక్కలు వేసుకుంటారు నాయకులు. ఈ లెక్కలు ఎలా ఉన్నా.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీసీలకు మెజార్టీ ఓట్లు ఉంటాయి. గంపగుత్తగా బీసీ ఓట్లు కొల్లగొడితే చాలు ఆ అభ్యర్థి విజయం గ్యారెంటీ. కానీ అది అసాధ్యం అని అందరికీ తెలుసు. అందుకే ఒక్కోసారి ఒక్కో రకంగా బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. తెలంగాణలో బీసీ రాజకీయాలు.. తెలంగాణకు ఒక ఎస్సీని తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి అప్పట్లో ఆ సామాజిక వర్గానికి మరింత దగ్గరయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కానీ పార్టీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో అందరికీ తెలుసు. ఇక అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఆ పార్టీ చేసింది శూన్యం అనే చెప్పాలి. కాంగ్రెస్ విషయానికొస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి అతి పెద్ద సాహసం చేసింది కాంగ్రెస్. అంతే కాదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడితో కథ సుఖాంతం కాలేదు. ఆ రిజర్వేషన్లకు కేంద్రం మోకాలడ్డింది. దీంతో మళ్లీ గొడవ మొదలైంది. బీసీలకోసం పాటుపడేది మేమంటే మేమంటూ అన్ని పార్టీలూ చెప్పుకుంటున్నాయి. అదే సమయంలో బీసీలకు అన్యాయం చేస్తోంది మీరంటే మీరంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు నేతలు. కాంగ్రెస్ పాత్ర ఏంటి..? బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ రిజర్వేషన్ పై రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే చట్టం చెల్లుబాటవుతుంది. కానీ రాష్ట్రపతి కేంద్రం అనుమతితోనే ఆ పనిచేయాలి, అంటే ఇక్కడ కేంద్రానికి బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచడం ఇష్టం లేదని చెప్పాలి. దీంతో కాంగ్రెస్ పోరుబాటకు సిద్ధమైంది. అవసరమైతే ఢిల్లీలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో తమ పార్టీ తరపున బీసీలకు 42శాతం సీట్లు కేటాయించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. అదే జరిగితే, బీసీల ఓట్లు కాంగ్రెస్ వైపు మరలుతాయనడంలో సందేహం లేదు.

బీజేపీ ఏమంటోంది? బీసీ బిల్లుని అడ్డుకుంటున్నారన్న అపవాదు బీజేపీపై ఉంది. అయితే తెలివిగా ఆ పార్టీ తప్పించుకోవాలని చూస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ప్రకారం 42 శాతంలో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు కలిపే ఉన్నాయని, కేవలం బీసీలకు 32శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయని అంటున్నారు బీజేపీ నేతలు. అందుకే తాము ఆ బిల్లుని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేషు తీసేసి కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వెంటనే ఆ బిల్లుకి ఆమోద ముద్ర వేయిస్తామని అంటున్నారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం అంటున్న బీజేపీ, బీసీలపై ప్రేమ చూపిస్తున్నట్టుగా కలరింగ్ ఇస్తోంది. బీఆర్ఎస్ వాదన ఏంటి? బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో బీఆర్ఎస్ సందిగ్ధంలో ఉంది. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బీజేపీ బిల్లు ఆమోదానికి అడ్డుపడుతోందని అంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో బీసీ రిజర్వేషన్ గురించి ఎందుకు ఆలోచించలేదనే ప్రశ్న వస్తే మాత్రం సమాధానం చెప్పడానికి బీఆర్ఎస్ నేతలు తడబడుతున్నారు. బీసీ గర్జన అంటూ హడావిడి చేశారు కానీ, చివరకు చప్పబడ్డారు. కొత్తగా కవిత బీసీ రాగం అందుకోవడం కూడా పరోక్షంగా బీఆర్ఎస్ ని ఇరుకునపెడుతోంది. బీఆర్ఎస్ 9 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహం ఊసే ఎత్తని కవిత, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ నాయకుల విగ్రహాలంటూ హడావిడి చేయడం హాస్యాస్పదంగా మారింది. ఇక బీసీ బిల్లు విషయంలో కవిత కాంగ్రెస్ ని సమర్థిస్తున్నా.. అది చట్టంగా మారకపోవడంలో ఆ పార్టీ ఉదాసీనత కూడా ఉందని అంటోంది. మూడు పార్టీల్లో ఎవరికి బీసీలపై ఎక్కువ ప్రేమ ఉంది, ఎవరిది కపట ప్రేమ అని చెప్పడం కాస్త కష్టమే. కానీ అన్ని పార్టీలకు బీసీల ఓట్లు మాత్రం కావాలి, వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాన్ని అనుభవించాలి అని ఉంటుంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ ముందడుగు వేయడం మిగతా పార్టీలకు ఇబ్బందిగా మారింది. బీసీ బిల్లు చట్టంగా మారితే కచ్చితంగా అది కాంగ్రెస్ ఘనతే అవుతుంది. రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ అన్నీ తానై చేసినా.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారానికి దూరం కావాల్సి వచ్చింది. ఇటు ఏపీలో పార్టీ పూర్తిగా శవాసనం నుంచి కదలనంటోంది. బీసీ బిల్లు విషయంలో అయినా క్రెడిట్ తీసుకోవడంలో కాంగ్రెస్ ముందుంటుందో లేక వెనకబడుతుందో చూడాలి.

# బీసీ రిజర్వేషన్‌పై మాటల యుద్ధం

హైదరాబాద్, ఆగస్టు 8, (

బీసీ రిజర్వేషన్ల వ్యవహారం తెలంగాణలో పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్- బీజేపీ మధ్య సవాల్ ప్రతిసవాల్‌లు సాగుతున్నాయి. ఢిల్లీ కేంద్రంగా ధర్నా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాషాయ నేతలు మండిపడుతున్నారు. రాహుల్ ప్రధానమంత్రి కాలేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పదవి ఊడటం ఖాయమని అంటున్నారు. ఈ క్రమంలోనే కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. ముస్లింలకు ఇచ్చిన పది శాతం రిజర్వేషన్ తీసేసి బిల్లు పంపిస్తే ఆమోదింపజేసేందుకు తాను చొరవ తీసుకుంటానని అన్నారు. ఆ పని చేస్తే తానే రాష్ట్రపతి, ప్రధానమంత్రితో సమావేశమై వారిని ఒప్పిస్తానని అన్నారు. అసదుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీలు బీసీలు ఎలా అవుతారని వాళ్లను బీసీల్లో చేర్చడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్ సర్కారు పునరాలోచించాలని సూచించారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఇప్పుడు తప్పును బీజేపీ, కేంద్రంపై నెట్టేందుకు రేవంత్ సర్కారు ప్రయత్నిస్తోందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. అధికారంలోకి వచ్చిందేకు అమలు కాలని హామీలు ఇచ్చారని ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని అంటున్నారు. వాటిని సరిగా చేయలేకపోయారని ఇప్పుడు బీసీ రిజర్వేషన్ విషయంలో అదే మోసం కంటిన్యూ చేస్తున్నారని అన్నారు. డిక్లరేషన్‌ల పేరుతో ఊదరగొట్టిన కాంగ్రెస్ ఇప్పుడు ఏ వర్గానికి న్యాయం చేయలేదని ఆరోపించారు. చేసిన మోసాలు అన్నింటికీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీయే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో ధర్నా పెట్టి బీసీ రిజర్వేషన్‌పై మాట్లాడుకుండ గాంధీ కుటుంబం గొప్పలు, ప్రతిపక్షాలు, కేంద్రంపై విమర్శలు చేశారని అన్నారు. ఇలాంటి చిత్తశుద్ధి లేకుండా చేసే డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని అభిప్రాయపడ్డారు.బీసీ రిజర్వేషన్ అంశంలో కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. తమ చిత్తశుద్ధిని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేసిన రేవంత్ రెడ్డి తమ కమింట్‌మెంట్ నిరూపించుకున్నామని తెలిపారు. ఢిల్లీ ధర్నాతో గట్టిగానే వాయిస్ వినిపించామన్నారు. ఇప్పుడు బంతి మోదీ కోర్టులో ఉందని వివరించారు. రాష్ట్రపతికి రాజకీయాలతో సంబంధం లేదని చెప్పిన రేవంత్ రెడ్డి.... రాష్ట్రపతి మోదీ చేతుల్లో ఉన్నారా అని బీజేపీ నేతలు చెప్పానలి సెటైర్లు వేశారు.

# రిజర్వేషన్లు లేకుండానే స్థానిక ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 8,

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ నెలాఖరులోపు పూర్తి చేయాలని కోర్టు డెడ్ లైన్ పెట్టింది. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకు వచ్చిన రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్ ఆమోదం పొందలేదు. ఢిల్లీలో ధర్నా చేసిన సీఎం రేవంత్ ప్రధానిగా రాహుల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలకు 42 శాతం కోటా ఇస్తామని ప్రకటించారు. అంటే ఇప్పుడు.. రిజర్వేషన్లకు అవకాశం లేదని ప్రభుత్వం కూడా నిర్ణయానికి వచ్చినట్లే అనుకోవచ్చు. మరి ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలో సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్రపతి నుండి ఎలాంటి స్పందన లేనందున సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని సీఎం రేవంత్ అంటున్నారు. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే.. ఇక్కడి వరకు వచ్చామమని.. ప్రస్తుతం ప్రభుత్వం ముందు మూడు ఆప్షన్లు ఉన్నాయని రేవంత్ అంటున్నారు. అందులో ఒకటి కేంద్రం ఆమోదం తెలిపే వరకు వేచి చూడాలి. ఇప్పుడల్లా ఆమోదిస్తారన్న నమ్మకం లేదు. స్థానిక ఎన్నికలు నిర్వహించి తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో ఇక జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం. అయితే జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్తే.. అది న్యాయపరమైన వివాదాల్లో ఇరుక్కుంటుంది. దీని వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమవుతాయి. మూడో ఆప్షన్ గా 42 శాతం బీసీలుక రిజర్వేషన్ పార్టీ పరంగా ఇచ్చి ఎన్నికలకు వెళ్ళడమని రేవంత్ అన్నారు. ప్రభుత్వం జీవో ఇచ్చి ఎన్నికలకు ఎవరైనా కోర్టుకు పోతే స్టే ఇస్తుంది. రిజర్వేషన్ గురించి అబద్ధపు హామీలు ఇచ్చి నేను ఎన్నికలకి నేను పోలేనన్నారు. సెప్టెంబర్ 30 కల్లా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి కోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో ఎలా ముందుకు వెళ్ళాలన్నదానిపై చర్చిస్తున్నామన్నారు. తొందరలోనే ఖంఅ సమావేశం ఏర్పాటు చేస్తాం చర్చ చేస్తామని.. గ్రామాల్లో ఎలా ఉంది పరిస్థితి అనేది అడిగి తెలుసుకుంటామంటున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థలకు కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోయాయాని రేవంత్ అన్నారు. జంతర్ మంతర్ లో నిన్నటి దీక్ష మా నిరసన దేశవ్యాప్తంగా తెలంగాణ బిసి రిజర్వేషన్ కోసం చేస్తున్న పోరాటం తెలియాలి అనే చేశామన్నారు. రాహుల్ గాంధీ శిబు సోరేన్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ రాలేదు అని ప్రతిపక్షాలు చేసే వ్యాఖ్యలు తాను పట్టించుకోనని తేల్చేశారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడానికి ప్రభుత్వానికి ఎలాంటి ఆటంకాలు ఉండవు.కానీ పాత కోటాతోనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. దాని వల్ల విపక్షాలు ఎదురుదాడి చేయడానికి అవకాశం ఉంది.

## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు

నెల్లూరు

నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 20 ఏళ్లుగా ఇంటి పట్టాల కోసం ఎదురుచూస్తున్న స్థానికుల కలను నెరవేర్చామని మంత్రి నారాయణ చెప్పారు. పట్టాల పంపిణీకి క్యాబినెట్ ఆమోదం తెలపడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలనీకి వచ్చిన నారాయణకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో ఇళ్ళ పట్టాల పంపిణి కై ఏర్పాట్లను పరిశీలించారు.

## అల్లిపురం డంప్ యార్డ్ ను పరిశీలించిన మంత్రి నారాయణ

నెల్లూరు

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు రూరల్ పరిధిలోని అల్లిపురం డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటుచేసిన బయో మైనింగ్ యూనిట్ ప్రక్రియ ద్వారా డంపింగ్ యార్డ్ లో చెత్తను వేరు చేసే యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం బయోమైనింగ్ యంత్రం పని విధానాన్ని మంత్రి తెలుసుకున్నారు.

## వైకాపా నేతకు జగన్ ఫోన్ కాల్

అమరావతి

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల వేళ దాడుల వ్యవహారం కలకలం సృష్టిస్తోంది. ఎన్నికల ప్రచారం చేస్తున్నాడనే కారణంతో వైసీపీ నేత అమరేశ్వర్ రెడ్డిపై బీటెక్ రవి అనుచరులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న వైసీపీ అధినేత జగన్.. అమరేశ్వర్ రెడ్డికి కాల్ చేశారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. టీడీపీ దాడిని ఖండించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలని టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలి

మంథని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ కేంద్రం ఉలుకు పలుకు లేకుండా ఉండడం సోచనీయమని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ కు, రాష్ట్రపతికి పంపించిన దీనిపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. అందువల్లే తెలంగాణ కు చెందిన ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం యావత్తు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టుగానే భావించాలన్నారు. శాసనసభ ఏకగ్రీవ తీర్మానంలో పాలుపంచుకున్న బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో చేసిన ధర్నాకు రాకపోగా అవహేళనగా మాట్లాడడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో కల్పించడంలో టిఆర్ఎస్కు చిత్తశుద్ధి లేదన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న బిఆర్ఎస్ నాయకులు మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మీ నాయకత్వం మీద ఒత్తిడి తెచ్చి ఢిల్లీ లో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. బిజెపి ముస్లింలను బీసీల్లో చేర్చినట్టు కుంటి సాకులు చెబుతున్న మీరు గుజరాత్ లో, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో ముస్లింలో ఉన్న బీసీలను గుర్తించి రిజర్వేషన్లు కల్పించలేదా అని ప్రశ్నించారు. బిజెపి ద్వందనితిని ఖండించి బిసి రిజర్వేషన్లు 42 శాతం కోసం పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకమై పోరాడేందుకు సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి అన్నారు

## పద్మశాలి విద్యార్థులకు సన్మానం, ప్రశంస పత్రాలు అందజేత

కమాన్ పూర్ .జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులకు సన్మానం, గత సంవత్సరం పదవతరగతి ఫలితాలలో ప్రతిభచూపిన ఉమ్మడి కమాన్పూర్ (రామగిరి మరియు కమాన్పూర్) మండల పద్మశాలి విద్యార్థులకు ప్రశంస పత్రాల జ్ఞాపికలు అందజేస్తూ వారిని తల్లిదండ్రులతోసహా ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని పద్మశాలి భవనంలో గత ఐదు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న నిర్వాహకులు, మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, గుండేటి రాజేష్ గారు, ప్రముఖ కవి, గాయకులు, జిల్లా పద్మశాలి సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి అందె సదానందంతోపాటు పలువురు ముఖ్యతిథులుగా హాజరై ప్రసంగించినారు. మొదట కులదైవం మార్కండేయ పటానికి పూలమాల అలంకరణ, పూజా నమస్కారంతో ప్రారంభించిన ఈ వేడుకలలో జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరుగురు చేనేత పద్మశాలియులు కుందారపు చంద్రయ్య, శంకరయ్య, రాజయ్య, నర్సయ్య, నామని రాయలింగు, బంగారి గట్టయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ శుభసందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన రామగిరి మండలంలోని ఐదుగురు పద్మశాలి విద్యార్థులు సిరిపురం వర్షిత బేగంపేట(587), చిప్ప సాత్విక్ సెంటినరీ కాలనీ (581), వొడ్నాల అరవింద్ రాంనగర్-రత్నాపూర్(574), సూరం అక్షిత కల్వచర్ల(573), పులి రేవర్షిని కల్వచర్ల(568), కమాన్ పూర్ మండలంలోని ముగ్గురు బండి అక్షర జూలపల్లి(556), కొండి రాకేష్ రొంపికుంట(552), బండి రఘునాథ్ నాగారం(550), వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాల జ్ఞాపికాలను అందజేయడం జరిగినది. సీనియర్ జర్నలిస్టు, జనం సాక్షి మంథని ఆర్.సి మాటేటి కుమార్, తన డిగ్రీ ముగిసిన వెంటనే మంచి ప్యాకేజ్ తో క్యాప్ జెమినీ కంపెనీలో ఉద్యోగం పొందిన వొడ్నాల ఇందు, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న పద్మశాలి ఫోటోగ్రాఫర్ కొండి అనిల్, డెకరేషన్ సౌండ్స్ కుందారపు శేఖర్ లను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ అందరూ చేనేత వస్త్రాలు ధరించి, చేనేతదారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# అక్కతమ్ముళ్ళ, అన్నచెల్లెల అనుబంధానికీ ప్రతిక ఈ రక్ష బంధన్ - నేడు రాఖీ పౌర్ణమి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొంతకాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతా జరుపుతున్నారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ములు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.ఈ రోజు బ్రాహ్మణులు నూతన యజ్ఞోపవీతధారణలు చేసి విద్యార్థులకు వేదపఠనం ప్రారంభిస్తారు. వేదపండితులు వేదాలను వల్లెవేయడం అంటే; ఆ వృత్తి చెయ్యడం ఈ రోజునుండే ప్రారంభిస్తారు. ఆ విధంగా వీరు ఈరోజు వేదాలన్నింటిని ప్రారంభ ఋక్కును, చివరి ఋక్కును పఠిస్తారు. కాలక్రమంలో ఈ రోజు "రక్షాబంధన్ లేక రాఖీ" పండుగగా ప్రాచుర్యం పొందసాగింది. ఈ రక్షాబంధనము ఈ దిగువ మంత్రాన్ని పఠిస్తూ భార్య – భర్తకు,




సోదరి – సోదరునకు యుద్ధానికి వెళ్ళే వీరునకు విజయప్రాప్తి కోసం ఈ రక్షాబంధనన కడుతూఉంటారు. యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః। తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల।। శ్రీ మహావిష్ణువు శక్తిచే మహాబలుడు అయిన బలిచక్రవర్తిని బంధించినట్లుగా ఓ రక్షాబంధనమా! నీవు చలించక వీనికి రక్షణ కల్పించుము అని మంత్రార్థం. ఈ – రక్షాబంధన్ ఎలా ప్రారంభమైనది అంటే! ఈ గాథ మనకు మంచి ప్రామాణిక మవుతుంది. పూర్వం దేవతలకు – రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధము సాగింది. ఆ యుద్ధములో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై తన పరివారమంతటిని కూడగట్టుకుని 'అమరావతి' లో తలదాచుకుంటాడు. అట్టి భర్తనిస్సహాయతను గమనించిన ఇంద్రాణి 'శచీదేవి' తగు తరుణోపాయమునకై ఆలోచిస్తూ ఉన్న సమయాన ఆ రాక్షసరాజు చివరకు 'అమరావతి'ని కూడా దిగ్బంధన చేయబోతున్నాడు అని గ్రహించి, భర్త దేవేంద్రునకు 'సమరోత్సాహము' పురికొలిపినది. సరిగా ఆరోజు "శ్రావణ పూర్ణిమ" అగుటచేత 'పార్వతీ పరమేశ్వరులను', లక్ష్మీ నారాయణులను పూజించి ఆ పూజించబడిన "రక్షా" దేవేంద్రుని చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరు వారు పూజించిన రక్షలు తెచ్చి ఇంద్రునకు కట్టి ఇంద్రుని విజయాత్రకు అండగా నిలచి, తిరిగి 'త్రిలోకాధిపత్యాన్ని' పొందారు. ఆనాడు శచీదేవి ప్రారంభించిన 'ఆ రక్షాబంధనోత్సవం' నేడు అది 'రాఖీ' పండుగ ఆచారమైనది.ప్రాచీన గాథ " యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల'' భావం– ఓ రక్షాబంధమా! మహాబలవంతుడూ,రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను. శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తికోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మీ వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యి ఏర్పడింది.ఈ రాఖీకి ఉన్న పవిత్రత ఏమిటంటే భార్య – భర్తకు, సోదరి – సోదరులకు కట్టే రఖీద్వారా వారి వారు తలపెట్టే కార్యములు విజయవంతమై సుఖసంపదలు కలగాలని, వారి మాన మర్యాదలకు వారు బాసటగా ఉండాలని ఆకాంక్షించే సత్ సంప్రదాయమే ఈ 'రాఖీ' విశిష్టత. అలా రాఖీలు కట్టించుకున్న భర్తలు, సోదరులు వార్కి నూతన వస్త్రాలు చిరుకానుకలు సమర్పించి, అందరు కలసి చక్కని విందు సేవిస్తారు. విదేశీయులు మనదేశాన్ని పాలిస్తున్న రోజులలో మొగాలాయీల దుర్నీతికి దురంతాలకు ఏమాత్రం అడ్డూ అపూ అనేది లేకుండా పోయేది. హిందూ జాతి వారి కబంధహస్తాలలో నలిగిపోయేది. స్త్రీలు వారి మాన ప్రాణరక్షణకై వీరులైన యోధులను గుర్తించి వార్కి 'రక్షాబంధనం' కట్టి వారు చూసే సోదర భావముతో, రక్షణ పొందేవారు. ఒకసారి 'రాణి కర్ణావతి' శత్రువులు తన దుర్గాన్ని ముట్టడించినప్పుడు 'ఢిల్లీపాదుషాకు' రాఖీ పంపగా ఆమెను సోదరిగా భావించి శత్రువులను తరిమికొట్టి ఆ సోదరి ఇంట భగినీ హస్తభోజనంచేసి, కానుకలు సమర్పించినట్లు గాథలు ఉన్నాయి.అట్టి శ్రావణ పూర్ణిమ లేక జంధ్యాల పూర్ణిమ, రాఖీ లేక రక్షాబంధన్ పండుగ అమితానందంతో జరుపుకుని మన చక్కని భారతీయ సంప్రదాయ విలువలను కాపాడుదాం.

# పెనాల్టీలు కాదు..బహూమతులు

కరీంనగర్, ఆగస్టు 8, (

వాహనం నడిపే వారైనా ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది. లేదంటే భారీగా జరిమానాలు విధిస్తారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే.. మీ జేబులు గుల్ల కావాల్సిందే. అయితే ఇక్కడ జరిమానాలు ఒక్కటే చెల్లిస్తే సరిపోతుంది అనుకుంటే పొరపాటే.. చాలా మంది కూడా ఇలానే ఆలోచిస్తారు. అయితే హెల్మెట్ లేకుండా వాహనం నడిపే సమయంలో పొరపాటున ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. అప్పుడు ఎంత జరిమానా చెల్లించినా ప్రాణాలు తిరిగి రావు. వీటి అవసరంపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలతో పాటు.. హెల్మెట్ ధరించిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ద్వి చక్ర వాహనం నడిపిన వారు ఎవరైనా హెల్మెట్ పెట్టుకోవాల్సిందే. ఇలా చేయని వారికి జరిమానాలు విధించడం జరుగుతుంది. అయితే కొంతమంది వీటిని ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే వాడుతున్నారు. దీని వల్ల ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుంది. ఇటువంటి ఘటనలు ఇటీవల హైదరాబాద్‌తో పాటు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నాయి. అయితే.. హెల్మెట్ ధరించడం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. అంతే కాకుండా.. హెల్మెట్ పెట్టుకొని డ్రైవింగ్ చేసిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. తాజాగా ఇలా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలు పంపిణీ చేశారు. రామగుండం ట్రాఫిక్ పోలీసుల వెరైటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఈరోజు వినూత్న కార్యక్రమానికి ట్రాఫిక్ పోలీసులు శ్రీకారం చుట్టారు. హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో అధికంగా రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. అయితే మనం అజాగ్రత్తగా నడిపినట్లు అయితే మనతోపాటు రోడ్డుపై నడిచేవారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ క్రాసింగ్ చేసినట్లయితే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించి అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. పలుమార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం వల్ల అకస్మాత్తుగా ప్రమాదం సంభవించినా.. తలకు ఎలాంటి గాయం కాకుండా.. ప్రాణాలను నిలుపుకోవచ్చన్నవారు. హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయినట్లు రిపోర్ట్లు తెలుపుతున్నట్లు తెలియజేశారు.ఆగస్టు 1వ తేదీ నుంచి మధ్య ప్రదేశల్ లోని ఇండోర్ జిల్లాలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని.. హెల్మెట్ పెట్టుకోని వారికి పెట్రోల్ బంద్ చేయాలని ఆ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇలా దేశవ్యాప్తంగా కూడా హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలియజేస్తున్నారు.

# గ్రీన్ చానల్, అంబులెన్స్ కోసం సిగ్నలింగ్

హైదరాబాద్, ఆగస్టు 8,

హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని దష్టిలో పెట్టుకుని... అంబులెన్సులు, అత్యవసర సేవలు, ప్రముఖుల వాహనాల కోసం ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. ఆయా వాహనాలు సిగ్నల్‌కి సమీపింలోకి రాగానే.. ఆటోమేటిక్‌గా గ్రీన్ సిగ్నల్ పడేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.నూతనంగా ప్రవేశపెట్టబోయే సిగ్నలింగ్ వ్యవస్థలో అంబులెన్స్‌లను, అత్యవసర సేవలందించే, ప్రముఖుల కాన్వాయ్‌లు వచ్చే సమయంలో గ్రీన్ సిగ్నల్ దానంతట అది పడేలా నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఇందుకోసం ఆయా వాహనం/వాహనాల నంబర్లు, ఏ మార్గంలో వెళ్తాయన్నదానికి సంబంధించిన సమాచారాన్ని బయలుదేరడానికి ముందే ట్రాఫిక్ పోలీస్ అధికారులకు అందించాలి. అప్పుడు వారుఈ వివరాలను ఐసీసీసీకి పంపుతారు. సదరు వాహనాలు సిగ్నల్‌కి 25 మీటర్ల దూరంలో ఉన్నప్పుడే సెన్సార్ గుర్తించి.. అవి ముందుకు వెళ్లిపోయేలా గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. ఇందు కోసం ఐసీసీసీలో టెక్నికల్ సిబ్బంది ప్రోగ్రామింగ్ చేస్తారని ఓ అధికారి తెలిపారు.

# పులివెందులలో వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి వేడుకలు

కడప

పులివెందులలో మాజీమంత్రి వైయస్ వివేకానంద రెడ్డి75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాధుల తోపు వద్ద వైఎస్ వివేకానంద రెడ్డి సమాధికి కూతురు సునీత రెడ్డి, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, భార్య సౌభాగ్యం కుటుంబ సభ్యులు, బావమరిది శివ ప్రకాష్ రెడ్డి నివాళులర్పించారు. తరువాత అనంతరం వైఎస్ వివేకానంద రెడ్డి పార్కు వద్ద ఏర్పాటుచేసిన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. సునీత మాట్లాడుతూ సమాధి దగ్గర ఉండగా ఏవి ఏవో కలలు వస్తున్నాయని, పులివెందుల ఉన్నవాళ్లకు తెలుస్తుందని, మేము అక్కడే నివాసం ఉండేవాళ్ళమన్నారు. అవినాష్ మాకంటే 10సంవత్సరాలు చిన్నవాడని,మేము వాళ్ళతో ఆడు కునే వాళ్ళమన్నారు. పిల్లలు ఉన్న లేకున్నా మేము కలిసి అడుకునేవాళ్ళమన్నారు. నాన్న చనిపోయిన తరవాత అవినాష్ తీసుకొని వచ్చినప్పుడు లెటర్స్ చూసి షాక్ అయ్యానని, అవినాష్ తెచ్చిన లెటర్ లో బి టెక్ రవి,ఆదినారాయణ రెడ్డి పేర్లు ఉన్నాయన్నారు.

నాన్న కేసు విషయంలో ఉన్న సిట్ అధికారులను మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అందరిని మార్చడం జరిగినది నిజం కాదా. నేను కోర్టుకెళ్లగా కోర్ట్ లో న్యాయ అధికారైన జడ్జి ఆలోచించి సిబిఐ కి అప్ప చెప్పింది మీ వల్లే. విచారణకు వచ్చిన సిబిఐ అధికారులను గెస్ట్ హౌస్ లో లేకుండా వెళ్లగొట్టింది మీరు కాదా. సిబిఐ అధికారుల ఆర్ అండ్ పి గెస్ట్ హౌస్ లో వారి వారి వస్తువులను గెస్ట్ హౌస్ నుండి బయట ఇచ్చింది మీరు కాదా. మళ్ళీ కర్నూల్ లో హాస్పిటల్ లో పోలీస్ అడ్డు పెట్టుకొని సిబిఐ వాళ్ళు అరెస్ట్ చేయానియకుండా అడ్డుకున్నారని అన్నారు. అధికార దర్పంతో పోలీసులను అడ్డుపెట్టుకొని కేసును నీరుగారించిన వ్యక్తుల మీరు నేడు పోలీసులను అనడం దారుణం. పోలీస్ అధికారులు వారి విధిని వారి పైఅధికారులు తెలియజేసిన విధంగా నిర్వర్తిస్తున్నారు. వైస్సార్సీపీ వాళ్లకు గాయాలు అయ్యాయి అని ర్యాలీ చేసారు పోలీస్ పైన మరి నాన్న చనిపోయినప్పుడు ఎందుకు ర్యాలీ చేయలేదు. పోలీసులను అడ్డు పొట్టుకొని అధికారం లో ఉన్నప్పుడు మీరు చేసారు. పాత పులివెందుల కావాలా అంటున్నారు.కాదు కొత్త పులివెందుల కావాలి మాకు. పెళ్లి కార్డ్స్ ఇచ్చిన ప్రతి ఒకరి పెళ్లికి డేట్ లా పెట్టుకొని టైం మ్యాప్ పెట్టుకొని వెళ్ళేవాడు. ఉద్యోగం కోసం ఇచ్చే ప్రతి లెటర్ ని తీసుకొని హైదరాబాద్ కి వచ్చి అక్కడ ఉన్న కంపెనీ వాళ్ళను ఆడికి వాళ్లకు జాబ్స్ ఇప్పించే వాడు గుర్తు పెట్టుకోని ఇక్కడ ప్రజలకు ఉద్యోగలు ఇప్పించే వాడు. వారి అధికారం లో ఉన్నప్పుడు సిబిఐ ని పని చేయానియకుండా అడ్డుకొని నేడు ఆ మాట అనడం దారుణమని అన్నారు. నాన్న కేసు విషయంలో కోర్టు ఇచ్చిన గడువుకు సిబిఐ విచారణ పూర్తి చేసింది. సిబిఐ విచారించిని ఇంకా మిగిలివుందని నేను మళ్ళీ విచారించాలని కోర్టును కోరడం జరిగిందని అన్నారు.,.

# శ్రీకాళహస్తిలో సామూహిక వరలక్ష్మీవ్రతం

చిత్తూరు

శ్రావణమాసంలో పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి అమ్మవారిని పూజించడం ఆనవాయితీ. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని దేవస్థానం ప్రాంగణంలోని బ్రహ్మగుడి వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి శ్రీ వరలక్ష్మి అమ్మవారిని ప్రతిష్టించారు . వరలక్ష్మి కథ ఆచరించి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం నోములు నోచుకున్న మహిళలు మహిళలకు పసుపు కుంకుమ గాజులు ఇచ్చి వారి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం అమ్మవారికి దూప దీప నైవేద్యాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయం కార్యనిర్వహణాధికారి పి బాపిరెడ్డి దంపతులు, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి దంపతులు, మరియు దేవస్థానం వేద పండితులు,అర్చకులు, ఆలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో వరలక్ష్మీ నోములు నోచుకున్న మహిళా భక్తులు పాల్గొన్నారు.

# నీట మునిగిన నగరం

హైదరాబాద్, ఆగస్టు 8,

కుండపోత వర్షానికి హైదరాబాద్ ఆగమైంది. రాత్రంతా పడుతున్న వాన జనాలను టెన్షన్ పెట్టించింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టుగా క్లౌడ్ బరస్ట్ అయినట్టుగా మేగమంతా వచ్చి భాగ్యనగరంపై పడింది. సాయంత్రం ఇళ్లకు బయల్దేరే ఉద్యోగులు, శ్రావణ శుక్రవారం పూజల కోసం సామాగ్రి కొనుక్కునేందుకు బయటకు వచ్చిన వారంతా తడిసి ముద్దై దారులు వెతుక్కొని ఇంటికి చేరారు. రికార్డు స్థాయిలో కురిసిన వాన భయపెట్టిందిఉదయం ఉక్కపోతతో అల్లాడిపోయిన జనం సాయంత్రానికి వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం పొందారు. అయితే వాన ముంచెత్తుతుందని వారు అనుకోలేదు. ప్రశాంతంగా చల్లగాలిలో ఇంటికి బయల్దేరారు. నాలుగు చినుకులు పడేలోపు ఇంటికి చేరుకుందామని కొందరు, అలాషికారుకు వెళ్లిన వాళ్లు మరికొందరు, ఇలా వివిధ కారణాలతో వెళ్లిన వాళ్లంతా టెన్షన్ పడేలా వాన దంచి కొట్టింది. ఈ రాత్రికి ఇంటికి చేరుకోగలమా అనేలా కమ్మేసింది. ఊపిరి తీసుకునే ఛాన్స్ కూడా అన్ని ప్రాంతాలను కుమ్మిపడేసింది.కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయని సాధారణంగా చెప్పుకుంటారు. కానీ ఈసారి అన్ని ప్రాంతాలు నీట మునిగాయి. అపార్ట్‌మెంట్‌లలోకి నీరు వచ్చి చేరింది. ఆఫీసుల్లోకి నీరు వచ్చింది. లిఫ్టుల్లోకి కూడా వరద నీరు చేరింది. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని తేడా లేకుండా ఈ చివరి నుంచి ఆ చివరి వరకు ఎక్కడ చూసిన ముంపు సీన్లు కనిపిస్తున్నాయి.అపార్మెంట్‌లలోకి వరద నీరు చేరడంతో కార్లు, ఇతర వాహనాలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. వ్యక్తులు కూడా కొట్టుకుపోయారు. బయటకు వెళ్లిన వాళ్లంతా అతి కష్టమ్మీద ఇంటికి చేరుకున్నారు. ఓలా ఉబర్‌లో వాహనాలు కూడా బుక్ కాలేదు. ఇంటికి చేరే దారి నడుచుకుంటూనే వర్షం లో తడుస్తూ చేరుకున్నారు.వర్షం ధారళంగా కురిసింది రెండు గంటలే కానీ దాని ప్రభావం మాత్రం రాత్రంతా ఉంది. ఆ తర్వాత కూడా వాన తెలిపిరి ఇవ్వలేదు. జల్లుల రూపంలో పడుతూనే ఉంది. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు అక్కడి ప్రజలను వేరే ప్రాంతాలకు తరిలించారు. వర్షాలు వదిలే వరకు ఎవరూ బయటకు రావద్దని సూచించారు. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీలు ఉప్పొంగుతూ కనిపించాయి. ఇది కూడా వరద ఉప్పొంగడటానికి కారణమైంది.హైదరాబాద్‌లో మరోసారి కుండపోత వాన కురిసింది. సరిగ్గా సాయంత్రం వేళ భారీ వర్షం కుమ్మేయడంతో జనజీవనం అస్థవ్యస్తమైంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లపై వరద పోటెత్తింది. పలు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. పలు కాలనీల్లో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాదాపు హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలను వర్షం కుమ్మేసింది. హైదరాబాద్‌లో వర్షపాతం విషయానికి వస్తే.. సిటీలో శేరిలింగంపల్లి జోన్‌లో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఇక్కడ 14.3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. శ్రీనగర్ కాలనీ, ఖైరతాబాద్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో 12 సెంటీమీటర్లకు పైగా వర్షం పడింది. ఉప్పల్, ఎల్బీనగర్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక అమీర్‌పేట్, గచ్చిబౌలి, జూబ్లిహిల్స్, నాగోల్, హయత్‌నగర్ ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ అధికారులు చెబుతున్నారు.

# ఆ 20 మంది ఎవరు...

హైదరాబాద్ ఆగస్టు 8

తెలంగాణ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ నేత, మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.రేవంత్ రెడ్డి వెనక 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులు ఉన్నారు. వారంతా తెలంగాణ సంపదను దోచుకుంటున్నారు. త్వరలోనే వారి బండారం బహిర్గతం చేస్తాను" అంటూ ఆయన సంచలనంగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్ వర్గాల్లో అంతర్గత కలహాలు మళ్ళీ ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రిగా ఉన్నా, తన మాటలు, వైఖరిని మార్చుకోవాలని సూచించారు. "తన భాష మార్చుకోవాలి.. హావభావాలు మార్చుకోవాలి. గంటల తరబడి మాట్లాడటం కాదు, ఆ శ్రద్ధను పరిపాలనపై చూపించాలి," అని ఆయన హితవు పలికారు.రాజగోపాల్ రెడ్డి, "ఇంకో మూడున్నరేళ్లు ఆయనే సీఎం. ఆ తర్వాత ఎవరు అవుతారు అనేది అధిష్ఠానం, ప్రజలు నిర్ణయిస్తారు," అని చెప్పారు. దీనితో కాంగ్రెస్ పార్టీ లోపలే లీడర్షిప్ పై ఒక స్థిరత్వం లేకపోవడం స్పష్టమవుతోంది.ఇటీవలే కాంగ్రెస్ విజయం సాధించినప్పటికీ, నేతల మధ్య విభేదాలు బయటపడటం పట్ల పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంపై పార్టీలోని సీనియర్ నేతల అసంతృప్తి ఇప్పటికీ కొనసాగుతుందనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. ఈ ఆరోపణలపై రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో, కాంగ్రెస్ అధిష్టానం ఏమేరకు మధ్యవర్తిత్వం చేస్తుందో చూడాల్సి ఉంది. రాజకీయంగా ఇది తెలంగాణలో కొత్త దిశగా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది.

# నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించింది.దేశ వ్యాప్తంగా నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ప్రపచవ్యాప్తంగా 70 దేశాల్లో 5 వేల తెగలకు చెందిన 38




కోట్ల మంది ఆదివాసీ గిరిజన తెగలు మనుగడ సాగిస్తున్నాయి. నిరక్ష్య రాస్యత, పోషకాహార లోపం తో ఇబ్బంది పడుతున్నారు. ఆదివాసీ లను అభివృద్ధి చేసేందుకు 1982 ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం గా ప్రకటించారు. ఐటీడీఏ లు ఏర్పాటు చేసినా ఉపయోగం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించి వారి అభివృద్ధి కి కృషి చేయాలి.1982, ఆగస్టు 9న జెనివాలో అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది.ఈ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది.

# మంథని లో వైభవంగా వరలక్ష్మి వ్రతాలు, కుంకుమార్చనలు

## శ్రీ మహాలక్ష్మి దేవాలయానికి పోటెత్తిన మహిళా భక్తులు

మంథని శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. . భారీ సంఖ్యలో మహిళా భక్తులు శ్రీమహాలక్ష్మి, శ్రీకన్యకాపరమేశ్వరి, శ్రీలలితాంభిక అమ్మవార్ల ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు, తమ ఇండ్లలో వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించుకున్నారు.మంథని పట్టణంలోని ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఉదయం 3 గంటలకు అమ్మవారి మూల విగ్రహమునకు ఫల పంచామృతాలతో అభిషేకం చేయించే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారిని పూలతో అందంగా అలంకరించారు. సహస్రనామ త్రిషది నామ ఖడ్గనామ, కుంకుమార్చన అనంతరం హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9:30 గంటల నుండి మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు దేవాలయానికి మహిళా భక్తులు పోటెత్తారు.

# తల్లి వివాహేతర బంధం... కొడుకు ఆత్మహత్య

అదిలాబాద్, ఆగస్టు 8, (

ఓ తల్లి చేసిన పాడు పనికి కన్న కొడుకు మనో వేదనకు గురయ్యాడు. తెలిసిన వారు సూటి పోటి మాటలతో మరింత బాధపెట్టడంతో తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన సోదరి తమ్ముడిని కాపాడుకునేందుకు హుటాహుటిన ఆస్పత్రికి తరలించింది.. కానీ ఎలాంటి లాభం లేకుండా పోయింది. చికిత్స పొందుతూ ఆ యువకుడు తనువు చాలించాడు. చివరి నిమిషంలో తన చావుకు తన తల్లి , తల్లితో వివాహేతర సంబందం పెట్టుకున్న ఆ వ్యక్తే కారణం అంటూ తన ఆవేదనను చెప్పుకున్నాడు. ఈ మేరకు మరణ వాగ్మూలం ఇచ్చి తుదిశ్వాస విడిచాడు. ఆ యువకుడి మృతిని జీర్ణించుకోలేని తోటి స్నేహితులు, కుటుంబ సభ్యులు అనుమానితుడి ఇంటిపై దాడికి దిగారు. ఇంటికి నిప్పటించి మృతదేహంతో ఆందోళన చేపట్టారు. ఈ దారుణ ఘటన మంచిర్యాల జిల్లాలో చోటుచేసుకుంది.మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గంగారాం గ్రామానికి చెందిన దుర్కి అనిల్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్యహత్యకు పాల్పడ్డాడు. తన తల్లి రాజేశ్వరి అదే గ్రామానికి చెందిన మూడపల్లి తిరుపతి అనే వ్యక్తితో వివాహేతర సంబందం పెట్టుకుందని.. ఈ విషయం తెలిసిన దగ్గరి బంధువులు ప్రశ్నించడంతో మనోవేదనకు గురైన అనిల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన సోదరి అనిత కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అనిల్‌ను వెంటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అనిల్ మృతి చెందాడు.చికిత్స పొందుతున్న చివరి సమయంలో తన ఆత్మహత్య యత్నానికి కారణం తన తల్లి రాజేశ్వరి, తిరుపతి లంటూ మరణ వాగ్మూలం ఇచ్చాడు. అనిల్ మృతికి కారణమైన తిరుపతిని అరెస్ట్ చేయాలంటూ అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు మృతదేహంతో తిరుపతి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. అంతటితో ఆగకుండా తిరుపతి ఇంటి పై దాడిచేసి ఇంటికి నిప్పు పెట్టారు. ఈ ఘటనతో అలర్ట్ అయిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు. పోలీసులు నచ్చ చెప్పడంతో నాలుగు గంటల ఆందోళన అనంతరం మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# అవే ఆరోపణలు... మారని రాహుల్ తీరు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

చింత చచ్చినా పులుపు చావదంటే ఇదే రాహుల్ జీ. ఎన్నికల్లో దశాబ్ధాల మీ పార్టీ కుంభకోణాలు చూసి.. విసిగి వేసారి జనాలు మోడీజీకి పట్టం కడితే ఆయన పాలనను మెచ్చి మూడు సార్లు గద్దెనెక్కిస్తే.. అమెరికా తొత్తుల మాయలోపడి.. ఫండింగ్ అనుసారం బీజేపీని ఎలా తొక్కేయాలో బాగానే ప్లాన్లు వేస్తున్నాడు మన ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. బీజేపీని ఎన్నికల్లో ఓడించే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ కు ఎలాగూ లేదు. ప్రతిపక్ష పార్టీలకు వచ్చినన్నీ ఓట్లు, సీట్లు కూడా కాంగ్రెస్ కు రాలేదు. దీంతో ఏం చేయాలో పాలుపోక ఇప్పుడు ఇక మహారాష్ట్రలో, మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటే పాడిందే పాడరా పాసుపండ్ల దాస అన్నట్టుగా వల్లెవేశారు. దానికి సరైన ఆధారాలు చూపించడం లేదని బీజేపీ వాదులు మండిపడుతున్నారు. కొన్ని ఓట్లు చూపిస్తే గోల్ మాల్ అవుతుందా? ఇంత పెద్ద దేశంలో కొన్ని ఓట్లను ఎలా ప్రమాణికంగా తీసుకుంటారని బీజేపీ వాదులు ఎదురు ప్రశ్నిస్తున్నారు.ఢిల్లీ ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు వింటుంటే కావెడీ బాగా చేశారనిపిస్తోంది.. ఎన్నికల అనంతరం ఓట్ల చోరీ, నకిలీ ఓటర్లు, దళారీ వ్యవస్థలు అంటూ ప్రతిసారి ఓటమిని ధ్వంసపరిచేందుకు ఆయన చేసే ప్రయత్నం కొత్తేమీ కాదు. కానీ ప్రజలు మాత్రం ఇదే కథకు ఏడాదికేడాది విసుగుతో కూడిన వ్యతిరేకతను వ్యక్తపరిచారు. రాహుల్ చెప్పింది నిజంగా నిజం అయితే.. తెలంగాణలో , కర్ణాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది. ఇక్కడ కూడా బీజేపీ ఓట్ల గోల్ మాల్ చేసి గెలవొచ్చు కదా.. ఈ పాయింట్ ను రాహుల్ ఎందుకు ప్రస్తావించడం లేదన్నది బీజేపీ వాదుల ప్రశ్న.ఓటమికి అసలు కారణం తమ పక్షంలో లేదని రుజువు చేయాలనేలా రాహుల్ ఆరోపణలు చేస్తూ మళ్లీ బీజేపీపై తప్పుడు విమర్శలు గుప్పిస్తున్నారు. "ఆటంబాంబు లాంటి ఆధారాలు" తమ వద్ద ఉన్నాయట! ఆ బాంబ్ ఎప్పుడు పేలుతుందో తెలీదు కానీ, కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా రోజుకో మాయబాంబ్ పేలుస్తూ ప్రజల మనస్సుల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుంది. అయితే ఇప్పటి ప్రజలు మాత్రం అవే పాత స్టోరీలు వినేంత అమాయకులు కాకపోవడం గమనార్హం.మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించినా తన వద్ద ఉన్నటువంటి ఆధారాలను ఎప్పటికీ ప్రజల ముందు ఉంచలేరు. ఎన్నికల సంఘాన్ని హెచ్చరించడమో, అధికారులను బెదిరించడమో కాంగ్రెస్‌కు పరిష్కార మార్గంగా మారిపోయింది. కానీ ప్రజలు మాత్రం ఈ ఆరోపణలపై ఏ మాత్రం విశ్వాసం పెట్టడంలేదు.ఇదే మోడీజీని మూడుసార్లు ప్రధానిగా గద్దెనెక్కించిన దేశ ప్రజల తీర్పు. కాంగ్రెస్, రాహుల్ గాంధీకి ఓట్లు వేయకుండా మోడీ పాలనపై ప్రజల విశ్వాసాన్ని మరోసారి ధృవీకరించారు. నిజాయితీ, దేశభక్తి, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతున్న నాయకుడు నరేంద్ర మోడీకి తిరుగులేదని సమీక్షలో స్పష్టమైంది.ఓటమి వచ్చినప్పుడల్లా ఎన్నికల వ్యవస్థను నిందించడం, ఈసీపై శంకలు వేయడం ఒక రాజకీయ పాత అలవాటు అయ్యిందని ప్రజలు గుర్తించారు. ఇది నాయకత్వ లోపాన్ని దాచేందుకు చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.మొత్తంగా చెప్పాలంటే ప్రజలు ఇప్పుడు ఓటు వేస్తున్నారు వ్యక్తిత్వానికి, నేతల మౌలిక విలువలకు. దానికి వ్యతిరేకంగా కేవలం ఆరోపణలతో రాజకీయం చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి మేలు జరగదు.పరిణతి, ప్రత్యామ్నాయ ఆలోచనలతో ప్రజల మధ్యకు వచ్చి విశ్వాసాన్ని గెలుచుకోలేకపోతే.. ఓటమి తర్వాత బీజేపీపై, ఎన్నికల సంఘంపైనే తప్పుడు విమర్శలు చేయడం రాహుల్ గాంధీకి శాశ్వతంగా అంటుకున్న అలవాటుగా మారిపోయింది.ఈ కాకమ్మ కథలు ఎన్నిరోజులైనా ప్రజలు ఇక నమ్మే రోజులు పోయాయి రాహుల్ గాంధీ గారు.. ఎందుకంటే వారు ఓట్లు వేసి నమ్మింది మోడీని.. ఆయన్ను ఓడించే దమ్ములేని రాహుల్ ఇలా ఓట్ల గోల్ మాల్ అంటూ ఎంత రచ్చ చేసినా బీజేపీపై, మోడీపై దేశ ప్రజల విశ్వాసం అస్సలు చెక్కు చెదరదు.

# 16 సుంకాల సవాల్..

## ఇండియాకు ఇదో అవకాశం..

ముంబై ఆగస్టు 8

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు భారతీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఈ అదనపు 25% సుంకాలను విధించారు. ఈ సంక్షోభ సమయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఈ సవాలును అవకాశంగా మలచుకోవాలని సూచిస్తూ కీలక సంస్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. 1991లో విదేశీ మారక నిల్వల సంక్షోభం భారత్‌ను ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించినట్లే, ఈ సుంకాల మథనం భారత్‌కు 'అమృతం' లభించే అవకాశాన్ని కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు, ఇప్పటికే ఉన్న 25% సుంకాలకు అదనంగా 25% 'పెనాల్టీ' సుంకంగా రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా విధించబడ్డాయి. ఈ సుంకాలు ఆగస్టు 27 నుంచి అమలులోకి రానున్నాయి, ఇవి భారత్ యొక్క 86 బిలియన్ డాలర్ల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. వస్త్రాలు, ఆక్వా ఉత్పత్తులు, తోలు, ఔషధాలు, ఆటోమొబైల్ రంగాలు వంటి కీలక రంగాలు వెంటనే నష్టపోయే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం ఈ సుంకాలను 'అన్యాయం, అసమంజసం' అని విమర్శిస్తూ, దేశ ఆర్థిక భద్రత మరియు ఇంధన అవసరాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోలు అవసరమని సమర్థించింది. అయినప్పటికీ, ఈ సుంకాలు భారత ఆర్థిక వృద్ధిని 0.2?0.3% వరకు తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.ఆనంద్ మహీంద్రా ఈ సుంకాల యుద్ధాన్ని 1991 విదేశీ మారక నిల్వల సంక్షోభంతో పోల్చారు, ఇది భారత్‌లో ఆర్థిక సంస్కరణలకు దారితీసింది. ఈ 'సుంకాల మథనం' నుంచి 'అమృతం' పొందేందుకు రెండు కీలక సూచనలను ఆయన ప్రతిపాదించారు.

మొదటిది, వ్యాపార సౌలభ్యతను గణనీయంగా మెరుగుపరచడం. సమర్థవంతమైన సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను సృష్టించడం ద్వారా పెట్టుబడులకు భారత్‌ను ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చాలని సూచించారు. రాష్ట్రాలు, కేంద్రం సమన్వయంతో ఈ వ్యవస్థను అమలు చేయాలని, వేగం, సరళత, ఊహాజన్యతను నిర్ధారించాలని ఆయన నొక్కి చెప్పారు. రెండోది, పర్యాటక రంగాన్ని విదేశీ మారక నిల్వలు, ఉపాధి సృష్టికి శక్తివంతమైన సాధనంగా మార్చడం. వీసా ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడం, పర్యాటక కారిడార్‌లను అభివృద్ధి చేయడం, భద్రత, పరిశుభ్రత వంటి అంశాలను మెరుగుపరచడం ద్వారా ఈ రంగాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు.మహీంద్రా సూచనలు కేవలం ఈ రెండు అంశాలకే పరిమితం కాదు. ఆయన మరింత విస్తృతమైన సంస్కరణలను ప్రతిపాదించారు, వీటిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ద్రవ్య సహాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం, ఉత్పాదన?లింక్డ్ ఇన్సెంటివ్ పథకాల విస్తరణ, తయారీ రంగంలో దిగుమతి సుంకాలను క్రమబద్ధీకరించడం వంటివి ఉన్నాయి. ఈ చర్యలు భారత ఉత్పత్తుల యొక్క పోటీతత్వాన్ని పెంచడంలో సహాయపడతాయని, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇతర దేశాలు తమ జాతీయ ప్రయోజనాలను ప్రాధాన్యతగా భావిస్తున్నట్లే, భారత్ కూడా స్వావలంబన, ఆర్థిక శక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యూరోపియన్ దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ సుంకాల ఒత్తిడిని ఎదుర్కొంటూ, రక్షణ ఖర్చులను పెంచడం ద్వారా ఆర్థిక విధానాలను సవరించడం ద్వారా ఆర్థిక పునరుజ్జీవనానికి పునాది వేశాయి. అదేవిధంగా, కెనడా తన రాష్ట్రాల మధ్య ఉన్న వాణిజ్య అడ్డంకులను తొలగించడం ద్వారా ఆర్థిక సమైక్యతను సాధిస్తోంది. ఈ 'అనూహ్య పరిణామాలు' దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని మహీంద్రా అభిప్రాయపడ్డారు. భారత్ కూడా ఈ విధమైన వ్యూహాత్మక సంస్కరణల ద్వారా గ్లోబల్ ఆర్థిక వేదికపై తన స్థానాన్ని బలోపేతం చేసుకోవచ్చని ఆయన సూచించారు.డొనాల్డ్ ట్రంప్ విధించిన 50% సుంకాలు భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నప్పటికీ, ఆనంద్ మహీంద్రా ఈ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకోవాలని సూచిస్తున్నారు. తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచే సంస్కరణల ద్వారా భారత్ తన ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసుకోవచ్చు. మహీంద్రా పిలుపు భారత్‌ను స్వావలంబన, గ్లోబల్ ఆర్థిక వేదికపై నమ్మకమైన శక్తిగా నిలబెట్టే దిశగా ఒక బలమైన మార్గనిర్దేశం.

======================

# డ్రగ్స్ కు ఎడిక్ట్ అవుతున్న డాక్టర్లు ఒకే కాలేజీలో 32 మంది

హైదరాబాద్, ఆగస్టు 8

వైద్యో నారాయణో హరి అన్నారు..! అంటే వైద్యుడు దేవుడితో సమానం. సమాజంలో డాక్టర్‌కు అంతటి హోదానిచ్చాం మనం. కానీ వరుస ఘటనలు వైద్య వృత్తికే మచ్చ తెచ్చేలా ఉన్నాయి. గతకొన్ని రోజులుగా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతూ వందలాది మందిని అరెస్ట్ చేసిన ఈగల్ టీమ్.. పక్కా సమాచారంతో మెడిసిటీ మెడికల్ కాలేజీపై ఫోకస్ పెట్టింది. ఆ కాలేజీకి డ్రగ్స్ ఎలా వెళ్తున్నాయి..? ఎవరు తీసుకెళున్నారు..? అంటూ నిఘా పెట్టి పలువురిని అరెస్ట్ చేయడంతో పాటు షాకింగ్ విషయాలు వెల్లడించారు అధికారులు. లేటెస్ట్‌గా ఈగల్ టీమ్‌కి దొరికిన డాక్టర్స్ డ్రగ్స్ డైరీ షాక్‌కి గురిచేస్తోంది. అటు పెడ్లర్ల లావాదేవీలు చూసి అధికారులే అవాక్కయ్యారు.జరీనాభాను, అర్ఫాత్ ఖాన్.. ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్లను పట్టుకున్నారు ఈగల్ టీమ్ అధికారులు. ఆ ఇద్దరి ఫోన్ కాల్స్, యూపీఐ ట్రాన్సాక్షన్‌ను ట్రాక్ చేసి 100 మంది డ్రగ్స్ కన్జ్యూమర్స్‌ను పట్టుకున్నారు. ఆ వందమందిలో 32మంది మెడిసిటీ కాలేజీకి చెందిన మెడికోలు ఉండటం షాక్‌కు గురిచేస్తోంది. ఆ ముప్పై రెండు మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. తొమ్మిది మందికి పాజిటివ్ వచ్చింది. పాజిటివ్ వచ్చినవారిలో ఇద్దరు మహిళా డాక్టర్లు ఉన్నట్లు తేల్చారు.ఈగల్ టీమ్‌కి దొరికిన ఇద్దరు పెడ్లర్లు మామూలోళ్లు కాదు..! అర్ఫాత్‌ఖాన్, జరీనాభానును అరెస్ట్ చేసిన అధికారులు విస్తుపోయే వాస్తవాలు వెల్లడించారు. అర్ఫాత్‌ఖాన్ దగ్గర నుంచి 6కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జరీనాభాను అకౌంట్ నుంచి జరిగిన ట్రాన్సాక్షన్స్ చూసి అధికారులే షాక్ అయ్యారు. కోటి యాభై లక్షల రూపాయల లావాదేవీలను గుర్తించారు. అందులో 26 లక్షల రూపాయలు హైదరాబాద్‌కు చెందిన డీలర్స్ నుంచి వచ్చినట్లు తెలిపారు.డ్రగ్స్ సరఫరా, ఆర్థిక లావాదేవీలు అటుంచితే? ముంబై, గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు అధికారులు. ఈ ఇద్దరికి సుమారు 100మంది డ్రగ్స్ డీలర్లతో లింకులున్నట్లు గుర్తించారు. అందులో 51మంది హైదరాబాద్‌లో ఉన్నట్లు తేల్చారు. వాళ్లను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు.మొత్తంగా? మెడిసిన్ వెళ్లాల్సిన మెడికల్ కాలేజీకి డ్రగ్స్ వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది..! ఒకే కాలేజీకి చెందిన 32 మంది మెడికోలు డ్రగ్స్‌కు బానిసవ్వడం షాక్‌కి గురిచేస్తోంది. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దొరికిన ఇద్దరు పెడ్లర్లతో లింక్స్ ఉన్న ఏ ఒక్కరినీ వదిలేదే లేదంటున్నారు.


# కేటీఆర్ కు రాఖీ కట్టిన లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన గిరిజన మహిళలు

## జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్

## రాఖీ కట్టి తీవ్ర భావోద్వేగానికి గురయిన జ్యోతి అనే మహిళ

హైదరాబాద్ ఆగస్టు8

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ



అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.రాఖీ కట్టిన సందర్భంగా జ్యోతి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 'ప్రభుత్వం మా భూములు లాక్కొని అన్ని వైపుల నుంచి దాడులు చేసి, మా కుటుంబ సభ్యులను జైల్లో పెడితే, నిండు గర్భిణిగా ఉన్న నాకు కేటీఆర్ అన్న అండగా నిలబడ్డారు. దగ్గరుండి నా బాగోగులు చూసుకున్నారు. నా ఆరోగ్యంతో పాటు నా ప్రసవం వరకు, నా బిడ్డ 'భూమి నాయక్' యోగక్షేమాల కోసం ఒక సొంత సోదరుడిలా అన్ని బాధ్యతలు తీసుకున్నారు' అని జ్యోతి కన్నీళ్లు పెట్టుకున్నారు. కేటీఆర్ మేనమామలా తన బిడ్డకు పేరు పెట్టారని జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. కేటీఆర్ తనకు దేవుడు ఇచ్చిన సోదరుడని ఆమె అన్నారు. కేవలం తమకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన అన్నలా ఆదుకుంటారని, అలాంటి కేటీఆర్‌కు, ఈరోజు ఆయన ఇంటికి వచ్చి రాఖీ కట్టడం తమకు చాలా సంతోషంగా ఉందని జ్యోతి తెలిపింది.

# నిన్నటి భారీ వర్షంతో పగిలిపోయిన ట్రంక్ లైన్ను పరిశీలించిన ఎమ్మెల్యే..



ఎల్బీనగర్, ఆగష్టు 08 (భారత శక్తి):హయత్‌నగర్ జాతీయ రహదారిపై వీరభద్ర కాలనీ ప్రధాన రోడ్డులో ఏర్పడిన భారీ గుంతను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులుతో కలిసి పరిశీలించారు.నిన్న రాత్రి కురిసిన భారీ వర్షంతో,కాలనీ ముఖద్వారం వద్ద ఉన్న 1200 ఎం.ఎం. డయా భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పగిలిపోవడంతో రోడ్డులో కుంగింపు ఏర్పడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వీస్ రోడ్లకు ఆనుకొని ఉన్న కాలనీలకు బీటీ రోడ్డు అనుసంధానం లేకపోవడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించి నివేదిక అందించాలని కోరారు. రాబోయే వర్షాకాలంలో ప్రమాదాలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీసు, హైడ్రా, విద్యుత్ శాఖ తదితర విభాగాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు డ్రైనేజీ లైన్లు, వరదనీటి కాలువలు, విద్యుత్ స్తంభాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్, జాతీయ రహదారుల డీఈ బాలు నాయక్, వాటర్ వర్క్స్ డీజీఎం రాజ్ గోపాల్ పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ..



కరీంనగర్ ప్రతినిధి, ఆగష్టు 8(భారత శక్తి):జిల్లా కలెక్టర్ కార్యాలయం లోనీ ఈవీఎం గోదా%శీ%ను శుక్రవారం అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదా%శీ% వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం, వివి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు మదుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్ , నా%శీ%పల్లి శ్రీనివాస్, అబ్బాస్ సమీ, బర్కత్ ఆలీ, కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద భాధితులను ఆదుకోవాలి : భారాస నాయకుల పర్యటన..

ఎల్బీనగర్, ఆగష్టు 08 (భారత శక్తి):ఆర్కేపురం డివిజన్లో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈస్ట్ యాదవ నగర్ కాలనీలో వరద పోటెత్తి జన నివాసాల్లో వర్షం నీరు చేరి కార్లు బైకులు కొట్టకుపోవడం జరిగింది. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు కాలనీని సందర్శించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు.



ఈ కార్యక్రమంలో ఆర్కేపురం భారాస డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్,నియోజకవర్గ భారాస ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, కంచర్ల శేఖర్, కాలనీవాసులు రఘు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# భయం లేదు... బెరుకు లేదు..5 కోట్ల లంచం అడిగిన ప్రభుత్వ అధికారి..

విజయవాడ, ఆగష్టు 08 (భారత శక్తి):ఒక్క డీల్‌కు సంతకం చేసి బిల్లులు మంజూరు చేస్తే ఐదు కోట్ల రూపాయల లంచం. అది కూడా మొహమాటం లేదు. నేరుగా ఆఫీసుకు వచ్చి డబ్బులు ఇస్తేనే పని అవుతుంది. అంత బరి తెగింపు ఎవరికి ఉంటుంది..? గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజినీర్ కు ఉంటుంది. పనులు పూర్తయ్యాయో లేదో చూసి బిల్లుల మంజూరుకూ సంతకాలు పెట్టాల్సిన ఆ అధికారి బేరం పెట్టారు.ఐదు కోట్లు ఖర్చవుతుందని చెప్పాడు. లంచం ఇవ్వకపోతే బిల్లులు రావని తేల్చేశాడు..దాంతో ఆ కాంట్రాక్టర్ కృష్ణంరాజు ఏసీబీని ఆశ్రయించారు.ఏపీ గిరిజన సంక్షేమ శాఖలో ఈఎన్సీ అబ్బవరపు శ్రీనివాస్ ఏసీబీ వలలో పడ్డారు. తన కార్యాలయంలోనే ఓ బ్యాగులో పాతిక లక్షల రూపాయల లంచం తీసుకుంటూ దొరికిపోయారు. రూ.35 కోట్ల బిల్లుల మంజూరుకు ఐదు కోట్ల లంచం అడిగారు. అడ్వాన్సుగా పాతిక లక్షలు తన కార్యాలయంలో తీసుకున్నారు. ఈ అధికారి మరో వారం రోజుల్లో రిటైర్ కాబోతున్నారు. గతంలో రెండు సార్లు ఇలా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారని ఆయన ట్రాక్



రికార్డ్ చెబుతోంది.ఇంతా ఘోరంగా లంచాలు వసూలు చేస్తూ దొరికిపోతున్న అధికారులు మళ్లీ మళ్లీ సర్వీసులోకి వస్తున్నారు.ఎలా వస్తున్నారు...? ప్రమోషన్లు పొందుతున్నారు. లంచాల మీద లంచాలు వసూలు చేస్తూనే ఉన్నారు. ఏ మాత్రం భయపడటం లేదు..బెరుకు ఉండటం లేదు. చర్యలు, శిక్షలు ఏమీలేకపోవడం... ఉన్నా అవి వేసే వ్యవస్థలు మేలుకోకపోవడంతో .. ఈ లంచగొండుల వ్యవహారం ఇష్టారాజ్యంగా మారుతోంది.

# చేనేత పరిశ్రమ కేవలం వస్త్రం గురించి మాత్రమే కాదు, సంపూర్ణ స్వేచ్ఛ గురించి కూడా: డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్



న్యూఢిల్లీ, ఆగస్టు 08(భారత శక్తి): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, న్యూఢిల్లీలోని కృషి భవన్ నుండి లక్షలాది స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులతో వర్చువల్‌గా సంభాషించారు. కమ్యూనికేషన్లు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి శ్రీ శైలేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మహిళలు శక్తి మరియు సృజనాత్మకతను మూర్తీభవిస్తారని, భారతదేశ అహింసా స్వాతంత్ర్య ఉద్యమంలో ఒకప్పుడు సాధనంగా పనిచేసిన చేనేత వస్త్రాలు స్వావలంబనకు ప్రతీక అని శ్రీ చౌహాన్ పేర్కొన్నారు. గ్రామీణ కళాకారుల "అద్భుతమైన కళాత్మకత"ను ఆయన ప్రశంసించారు, ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగానూ గుర్తింపు పొందింది.రాష్ట్ర కమ్యూనికేషన్లు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్వయం సహాయక బృందం మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు మరియు ఆర్థిక సాధికారతను పెంపొందించడంలో సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో భారతదేశ చేనేత రంగం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. చేనేత పరిశ్రమ కేవలం వస్త్రానికి సంబంధించినది మాత్రమే కాదని, అది సమగ్ర స్వేచ్ఛకు సైతం సంబంధించినదని - ఆర్థిక స్వేచ్ఛ, సృష్టించే స్వేచ్ఛ మరియు మన కుటుంబాలన్నింటికీ మెరుగైన భవిష్యత్తును నిర్మించే స్వేచ్ఛ అని శ్రీ పెమ్మసాని పేర్కొన్నారు. ఈ పరిశ్రమ 43 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందని, ఈ శ్రామిక శక్తిలో దాదాపు 70% మంది మహిళలు ఉన్నారని ఆయన ఈ సందర్భంగా హైలైట్ చేశారు.

సాంప్రదాయ నేతను విజయవంతమైన గృహ ఆధారిత సంస్థలుగా మార్చడంలో స్వయం సహాయక సంఘాల మహిళల పాత్రను ఆయన ప్రశంసించారు.స్థిరమైన మరియు చేతితో తయారు చేసిన ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్‌ను మంత్రి ప్రస్తావించారు, 2024%-%25లో భారతదేశ చేనేత ఎగుమతులు ?3,486 కోట్లకు చేరుకున్నాయని పేర్కొన్నారు. %ఖూూ, ఖఖ, ఖూజు%, జర్మనీ మరియు ఫ్రాన్స్ వంటి దేశాలు అగ్ర కొనుగోలుదారులలో ఉన్నాయని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలో ప్రభుత్వం అందిస్తున్న మద్దతును ఆయన ప్రస్తావించారు. శిక్షణ, ముడి పదార్థాల లభ్యత, డిజైన్ ల్యాబ్‌లు, ఎక్స్‌పోలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఇందులో ఉన్నాయి.ముగింపులో, ప్రతి నేత సోదరి ఒక వ్యాపార యజమానిలా ఆలోచించి, వారి నైపుణ్యం, సృజనాత్మకత మరియు వ్యవస్థాపకత ద్వారా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దార్శనికతకు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహిళల సంపూర్ణ ఆరోగ్యంతోనే ఆర్థిక సాధికారత-జిల్లా కలెక్టర్. .

కరీంనగర్ ప్రతినిధి,ఆగస్టు 8 (భారత శక్తి):మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.శుక్రవారం మానకొండూరు మండలం అన్నారం గ్రామపంచాయతీలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ సభకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ముందుగా శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు. అనంతరం సభలో పలువురు మహిళలు "శుక్రవారం సభ" నిర్వహణ పట్ల తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నారం గ్రామ మహిళల్లో ఎంతో చైతన్యం నింపిందని, వారి ఉపన్యాసం ద్వారా ఈ విషయం తెలుస్తుందని అన్నారు. మిగతా గ్రామ మహిళలకు అన్నారం మహిళలు ఆదర్శనీయమని తెలిపారు. మహిళలు





సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి అభివృద్ధి, తద్వారా కుటుంబ, గ్రామ అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధ్యమని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నారంలో 1544 మంది మహిళలకు గాను 1200 మంది ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించుకోవడం సంతోషదాయకమని చెప్పారు. గ్రామంలో బరువు తక్కువగా ఉన్న శిశువులు 14 మంది ఉన్నారని, వారి పట్ల అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి సాధారణ బరువు తీసుకువచ్చేలా చూడాలని అన్నారు. అంగన్వాడీల్లో ఎంతో బలవర్ధకమైన ఆహారం అందుతుందని, అందువల్ల గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు ఇచ్చే ఆహారం స్వీకరించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నడుస్తున్న అంగన్వాడీల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం పలువురు గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, సిడిపిఓ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలి..

నగరంలోని కరీంనగర్-సిరిసిల్ల బైపాస్ రోడ్ లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ వనాన్ని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ ఉన్న నీటి కొలనులను అభివృద్ధి చేసి కలువ మొక్కలతోపాటు రకరకాల పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్తగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ వనంలో కలెక్టర్, కమిషనర్ మొక్కలు నాటారు.

# ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలందుకున్న దేవత..



మణుగూరు, ఆగస్టు 08 (భారతశక్తి): మండలంలోని మహిళ మూర్తులు కుటుంబ సభ్యులతో వరలక్ష్మి వ్రతం పూజలు ఇంట్లోనే ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం మన ఆచారం. ఈ శుక్రవారం ఉదయాన్నే మహిళలు లేచి ఇంటిముందు కలాపు చల్లి రంగు రంగు ముగ్గులు వేసి ఇంటికి తోరణాలు కట్టి తలంటు స్నానాలు చేసి భక్తి శ్రద్ధలతో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహిస్తారు. అమ్మవారి కలశాన్ని తొమ్మిది రకాల పూలతో అలంకరిస్తారు. పసుపు ముద్దతో గౌరమ్మను తయారుచేసి గణపతి స్తోత్రాన్ని పటిస్తారు. పలు రకాల పండ్లు, పిండివంటలు, పులిహోర, పాయసం, పంచామృతం, వడపప్పు, ఉడకబెట్టిన శనగలు వంటివి లక్ష్మీదేవికి నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం ఐదుగురు ముత్తైదువులకు వాయనం సమర్పించి ఇస్తినమ్మ వాయునం పుచ్చుకుంటినమ్మ వాయునం అంటూ వారి దగ్గర ఆశీర్వాదాలు తీసుకుంటారు. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. అందువలన ఈ పండగ విశిష్టమైనదిగా భావిస్తారు. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు తెలుగు రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈపండగను ముఖ్యంగా వివాహమైన స్త్రీలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా పెళ్లి కాని అమ్మాయిలు మంచి భర్త రావాలని, పెళ్ళైన మహిళలు సంతానం కలగాలని కూడా పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టశ్వర్యాలు, సిరిసంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసంతో అమ్మవారిని కొలుస్తారు.

## మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారంసభ వేదిక..



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 8 (భారత శక్తి):మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ కాశ్మీరగడ్డ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభ మహిళా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని, ప్రతి మహిళా గర్భిణీ బాలింత సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సభకు ప్రభుత్వ అధికార్లు శుక్రవారం సభకు హాజరవుతారని చెప్పారు. సిడిపివో సబితా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం లో షుగర్ బోర్డు ఏర్పాటు చేసారనీ చెప్పారు. మనం తీసుకొనే ఆహారం లో ఉండే షుగర్ వళ్ళ వచ్చే అనారోగ్య సమస్య ల గురుంచి తెలిపారు. మెడికల్ అధికారి సఫిర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, వీటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్, మెప్మా శ్రీవాణి ఐసిడిఎస్ స్వప్న , సతీష్,గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ లో ముగిసిన క్లస్టర్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్..




కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 8 (భారత శక్తి):క్రీడల విద్యార్థులకు ఎన్నో రకాల లాభాలు చేకూరుతాయని, దాంతో ఎదురయ్యే ఒత్తిడి దూరం అవుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ లో సీబీఎస్ఈ లో గత మూడు రోజులుగా కొనసాగుతున్నటువంటి క్లస్టర్ 7 టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ప్రొఫెషనల్ క్రీడగా పరిగణించడం జరుగుతున్నదని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో టేబుల్ టెన్నిస్ పట్ల చాలామంది మక్కువ చూపుతున్నారని చెప్పారు. క్రీడలు వ్యాయామం తో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రతినిత్యం విద్యార్థుల క్రమం తప్పకుండా ఈ సాధనను అలవాటుగా చేసుకొని శారీరకంగా మానసికంగా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

టీం ఈవెంట్స్ విజేతలు:

మొదటి స్థానం బంగారు పతకాల విజేతలు

విపిఎస్ పబ్లిక్ స్కూల్ - విజయవాడ

ద్వితీయ స్థానం రజత పతకాల విజేతలు

టైం స్కూల్, రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా. అండర్ 17 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం, బంగారు పతకాల విజేతలు శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్- పెద్దాపురం- తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానం రజత పతక విజేతలు: సర్ సి ఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పశ్చిమగోదావరి. అండర్ 19 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం, బంగారు పతకాలు శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్ పెద్దాపురం- తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానం.

సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పశ్చిమగోదావరి

వ్యక్తిగత పోటీల విజేతలు

అండర్ 14 బాలికల విభాగం శీలం మనస్వి - ప్రథమ స్థానం బంగారు పతకం

అండర్ 17 బాలికల విభాగం- ఎం శాంతి జ్యోతి మొదటి స్థానం, బంగారు పతకం.

అండర్-19 ఎం.దర్శిక మొదటి స్థానం బంగారు పతకం

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు:

అండర్ 14 మంచి ఎస్. మనస్వి, రిద్దిటోరో, కే నైనా వంశిక, అండర్ 17 జి.వర్ణిక, ఎస్. తనిష్క, ఎం.దాస్, మిద్ది శాంతి జ్యోతి, అండర్ 19 బాలికలు విభాగం టి.సాయి సుదీక్ష, కె.రిషికా తులసి, ఎం మాండవ లినేషియా ఎం.దర్శికలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు పద్మారావు, చీఫ్ రెఫరీ శంకర్ , అసోసియేట్ చీఫ్ రెఫరీ రామచంద్ర రావు, ఎంపైర్లు బాబురావు, ఒతినేల్, ఎండి గౌస్ , రామ్మూర్తి , కే రవి , గంగారాం, పాఠశాలల ప్రతినిధులు, కోచ్,లు మేనేజర్లు, తల్లితండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతిభ స్కూల్లో వరలక్ష్మి వ్రతం వేడుకలు..



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 8:సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతం వేడుకలు రక్షాబంధన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరలక్ష్మి మాత ప్రత్యేక పూజ కార్యక్రమాలు విద్యార్థులు అధ్యాపక బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్మీదేవి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

జిన్నారం ప్రతిభ స్కూల్లో రక్షాబంధన్ ఉత్సవాలు:

సంస్కృతి సాంప్రదాయాలకు మన దేశం గొప్ప నిదర్శనమని జిన్నారం ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సార శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్ర మైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లు కూల్చితే పోరాటమే..



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 8 (భారత శక్తి):లోయర్ మానేరు డ్యామ్ ప్రాంతంలోని హాస్నాపురం కాలనీ పేదలకు డ్యామ్ సెప్టీ అధికార్లు అందజేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని పార్టీ నగర కార్యదర్శి గుడికందుల సత్యం హెచ్చరించారు. శుక్రవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో హాస్నాపురం బతుకమ్మ కాలనీ పేదల ఇండ్లను సందర్శించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యం మీడియాతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ఎస్సారెస్పీ డ్యామ్ లో భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇచ్చిందని, మున్సిపల్ అనుమతులతో అన్ని రకాల పన్నులు చెల్లిస్తూ పేదలు జీవిస్తున్నారని చెప్పారు. పేదల ఇండ్లను కూల్చిన సిపిఎం ఆధ్వర్యంలో బుల్డోజర్లకు అడ్డుపడి పేదల ఇండ్లను రక్షిస్తామని అన్నారు. గత పాలకులు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఒక్క ఇల్లు ఇవ్వకపోగా, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, ప్రజల పాలన అంటూ పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేదలకు ఇండ్లు ఇవ్వకపోగా ఉన్న ఇండ్లనే కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూబకాసురులు దర్జాగా కబ్జాలు చేస్తూ అపార్ట్మెంట్లు నిర్మిస్తుంటే అధికార్లు ఎక్కడపోయారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను వెంటనే వాపస్ తీసుకోవాలని, లేదంటే పేదల పక్షాన దశలవారీగా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.బీమసాహెబ్, నగర కమిటీ సభ్యులు, గాజుల కనకరాజు, వినయ్, నాయకులు సందేశ్, శివరాజ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అష్టలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్తులు:





ఎల్బీనగర్, ఆగష్టు 08 (భారత శక్తి):శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతం కార్యక్రమం శుక్రవారం అష్టలక్ష్మి ఆలయంలో ఘనంగా జరిగింది. తెల్లవారుజామున 3 గంటల తర్వాత చతురస్తానార్చన నిత్య హవనములుతో ప్రారంభమైంది. నూతన ద్వజస్థంభ పునః ప్రతిష్ట, ఆదిలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ స్వామి అభిషేకము, హయగ్రీవ జయంతి వేడుకలు, సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. మహిళలు గంటలకు గంటలు వేచి ఉండి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి సరైందికాదు..





కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 8 (భారత శక్తి):మానేర్ డ్యామ్ కట్ట ప్రాంతంలోని హస్నాపురం, బతుకమ్మ కాలనీ ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి, వాస్తవాలను తెలియజేసి నోటీసులు అందుకున్న వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021 సంవత్సరంలో డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం వల్ల నిబంధనలు కఠినతరం చేశారని, దానిలో భాగంగానే సెంట్రల్ వాటర్ కమిషన్ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ పరిశీలన చేపించి 200 మీటర్ల లోపల నిర్మాణం చేసుకున్న వారికి ఇరిగేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసినట్టు బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి శవాల మీద పేలాలు ఏరుకున్నట్టున్నదనీ మండిపడ్డారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైడ్రా, కాడ్రా అని బుల్డోజర్లు ఆపుతామని ఏదో జరిగిపోతున్నట్టు మాట్లాడుతున్నాడని ఆరోపించారు.

భూసేకరణ సర్వే నంబర్లలో మిగిలిన భూమికి ఎన్వోసి తీసుకొని అమ్ముకున్న వారిని బయటకు లాగుతామని, దానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకరించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎక్కడా అన్యాయం జరుగదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసినట్టు చేయమని చెప్పారు. నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లిచ్చి పేదలను ఆదుకొనే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ స్థానికులు పాల్గొన్నారు.

# పేదల జోలికి వస్తే ఖబడ్దార్..




కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 8 (భారత శక్తి):చెరువుల్లో నీటి ట్యాంక్ లను అనుమతులు లేకుండానే నిర్మించడం పై మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. పేదల ఇళ్ళు కూల్చివేతకు నోటీసులు ఇచ్చి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు నోటీసులు ఇవ్వరా ? అని ప్రశ్నించారు. 200 మీటర్ల లోపల ఉన్న పేదల ఇళ్ళు, స్థలాలను స్వయంగా వెళ్ళి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ నగరంలోని 13వ డివిజన్ లో హాస్నాపురంకాలనీ, బతుకమ్మ కాలనీ వాసులకు నీటిపారుదల శాఖ అధికారులు గత ఐదు రోజుల క్రితం ఎల్ఎండి డ్యాం దగ్గర 200 మీటర్ల దూరం ఉన్న పరిధిలో నివసిస్తున్న ఇంటి యజమానులకు డ్యామ్ సేఫ్టీ నిబంధన ప్రకారం ఇండ్లు కాళీ చేసి, ప్రత్యామ్నయం మార్గాలు చూసుకోవాలని నోటీసులు జారీచేయడం ప్రభుత్వానికి తగదన్నారు. పేదలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తీవ్రపరిణామాలు ప్రభుత్వం ఎదుర్కోక తప్పదని సర్దార్ రవీందర్ సింగ్ హెచ్చరించారు. ప్రజలు బాధపడవద్దని, ధైర్యం కోల్పోవద్దని, మీకు అండగా ఉంటానని, మీకు నేనున్నానని రవీందర్ సింగ్ హామీ ఇచ్చారు. కూల్చివేతలను నిలిపివేయాలని, లేకుంటే ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, హై కోర్టు కు వెళ్తామని ధ్వజమెత్తారు. పేదలకో న్యాయం, ధనవంతులకో న్యాయమా ? అని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం పేదలకు జారీ చేసిన నోటీసులు వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కాలనీ వాసులు గర్షకుర్తి శేఖర్, అంజనేయులు తదితరులు ఉన్నారు.

# శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు..

కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 8 (భారత శక్తి):శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్ లో రక్షాబంధన్ పండుగను అత్యంత భక్తి, భవ్యత, ఆనందభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా, విద్యాపీఠ పాలకమండలి సభ్యులు, దేశభక్తుడు, సాంస్కృతిక పరిరక్షకుడు, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త ఎలగందుల సత్యనారాయణ విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రక్షాబంధన్ యొక్క సారాంశం, సోదర%-%సోదరీమణుల మధ్య ప్రేమబంధం, సమాజంలో ఐక్యతా భావం యొక్క ప్రాధాన్యతను ఉద్ఘాటించారు. అలాగే బాలకుటీర్ మేనేజర్, సేవా భావనకు ప్రతీక, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త గీకూరు శ్రీనివాస్ దేశసేవ పట్ల నిబద్ధత, సాంప్రదాయాల పరిరక్షణ, విద్యార్థుల్లో విలువల పట్ల అవగాహన పెంపొందించుకోవడం వంటి అంశాలను స్పష్టంగా వివరించారు. అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి, రక్షాబంధన్ పండుగ కేవలం ఒక ఆచారం మాత్రమే కాకుండా, స్నేహం, పరస్పర విశ్వాసం, సమాజ శ్రేయస్సుకు ప్రతీక అని తన సందేశంలో చెప్పారు. ఈ ఉత్సవంలో డా. అమర్నాథ్, డా. విష్ణు వర్ధన్ రెడ్డి, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుంద%శీ%, పుల్లాల శ్యామ్, ఎలగందుల శ్రీనివాస్ గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, ఆచార్యులు, మాతాజీలు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు క్రమశిక్షణతో, ఉత్సాహపూర్వకంగా పాల్గొని కార్యక్రమానికి సాంస్కృతిక వైభవాన్ని చేకూర్చారు. బాల బాలికలు ఒకరికొకరు రక్షాబంధన్ కట్టుకుని నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అని ప్రమాణం చేశారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీలకు వెంటనే ఇవ్వాలి..

కడప జిల్లా, ( భారత శక్తి) ఆగస్టు 8 : ప్రొద్దుటూరు స్థానిక సిపిఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పత్రికా విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ...కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,121 కోట్లు వెంటనే పంచాయితీలకు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల వేతనాలు పెంచాలని, గ్రామల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం ప్రసాదించిన మూడు దొంతరల అధికార వ్యవస్థలో దిగువనున్న స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించడంలో ఇప్పటికీ లోపాలు తీవ్రంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధిలో స్థానిక సంస్థల్కెన పంచాయితీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, కాని కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వ కేంద్రీకృత విధానాల వలన పంచాయితీల్లో అభివృద్ధి పడకేసిందని, రాష్ట్రంలో సర్పంచులు పార్టీయేతర ప్రాతిపదికపై ఎన్నికై 4సం?లు దాటుతోందని. ఎన్నో ఆశలతో గ్రామాల్లో అభివృద్ధి చేద్దామనే ఉత్సాహంతో ఎన్నికైన సర్పంచులు నిధుల్లేక, ప్రభుత్వ ప్రోత్సాహం లేక అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన నడుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎస్.సి, ఎస్టి, బిసి, మైనార్టీ, మహిళ వర్గాలకు చెందిన సర్పంచులు 50% పైగా ఉన్నారని, వారందరూ అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయిస్తే, వాటికి చెందిన బిల్లులు కూడా గత ప్రభుత్వం విడుదల చేయలేదని, ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ దారిలోనే నడుస్తోంది అని ఆరోపించారు. పంచాయితీలకు ఇవ్వవలసిన ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదని, అలాగే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దారిమళ్ళించాలను కోవడం దురదృష్టకరమన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట విడత నిధులు విడుదల చేసినా, గత 6 నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం రెండవ విడత నిధులు రూ.1,121 కోట్లు విడుదల చేయకపోవడంతో వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. వాటి కోసం చాలా కాలంగా ఆందోళన చేస్తున్నారని, అయినా ఇప్పటికీ పరిష్కారం కాలేదని, ఈ సమస్యల పరిష్కారానికి టిడిపి ప్రభుత్వం శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. ఈ క్రింది చర్యలు తీసుకొని స్థానిక సంస్థలను, గ్రామ స్వపరిపాలనను ప్రోత్సాహించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం నుండి 6 నెలల క్రితం విడుదల్కెన 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీల ఖాతాలకు వెంటనే విడుదల చేయాలని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర 5వ ఆర్థిక సంఘమును ఏర్పాటు చేసి రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు గత 4 సం?లుగా రావలసిన నిధులు బదిలీ చేయాలని,కూటమి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల గౌరవవేతనమును రూ.3000 నుండి రూ.10,000 వరకు పెంచాలని,పంచాయితీ బిల్లులు ఎప్పటికప్పుడు విడుదలయ్యేలాగా పంచాయితీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని , 73,74 రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయితీలకు సంక్రమించిన 29 అంశాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా బదిలీ చేయాలని, సర్పంచుల విధినిర్వహణలో మరణిస్తే రూ.20,00,000 ల వరకు ప్రమాద భీమా సదుపాయాన్ని కల్పించాలనీ, 5వ షెడ్యాల్ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి, గిరిజన తండాల గ్రామ పంచాయితీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలనీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అమల్లో గ్రామ పంచాయితీల పర్యవేక్షణ ఉండాలనీ, గ్రామ పంచాయితీలకు రావలసిన రిజిస్ట్రేషన్ సర్ ఛార్జీలను క్రమం తప్పకుండా పంచాయితీ ఖాతాలో జమ చేయాలనీ, అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ వారు వేసే లేఔట్లకు ఇచ్చే పర్మిషన్లకు ఆ పరిధిలోని గ్రామ పంచాయితీల తీర్మానం కావాలని ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.అన్వేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే:

రాజన్న సిరిసిల్ల జిల్లా,ఆగస్టు 08 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా టియుడబ్ల్యూజే పని చేస్తుందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా అన్నారు.సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే హెచ్ 143, ఎలక్ట్రానిక్ మీడియా (టెంజు) నూతన కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమాజం హక్కులు సాధన, సంక్షేమం కోసం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు నూతనంగా నియమించబడ్డ కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.సంఘం రాష్ట్ర



అధ్యక్షులు,మాజీ ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంఘ బలోపేతం కోసం సభ్యుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. సీనియర్ పాత్రికేయులు రాపల్లి సంతోష్ కుమార్,ఎలక్ట్రానిక్ మీడియా టె%శీ%జూ అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సామల గట్టు, కోశాధికారులు అందే దేవేందర్, సయ్యద్ కలీంల సమక్షంలో పూర్తిస్థాయి కమిటీలను ప్రకటించారు.అధ్యక్షులుగా లాయక్ పాషా ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నమస్తే తెలంగాణ,కోశాధికారి అందే దేవేందర్ సాక్షి,ఉపాధ్యక్షులు గా రేగుల రాము వార్త,జలగం అనిల్ రావు సూర్య,బొల్లం పరుశురాం బలగం,సంయుక్త కార్యదర్శులుగా గుర్రాల మోహన్, నమస్తే తెలంగాణ,కార్యనిర్వాహక కార్యదర్శులు గా షేక్ రియాజ్ ప్రజాపోరు,లింగారెడ్డి గారి శేఖర్ రెడ్డి,నమస్తే తెలంగాణ,సంయుక్త కార్య దర్శులు బండారి బాలరాజు నమస్తే తెలంగాణ,బాబ్జి,నమస్తే తెలంగాణ,బైరి బాలరాజు నమస్తే తెలంగాణ,కార్యవర్గ సభ్యులు గా గడ్డం తిరుపతి మన తెలంగాణ, అరిగే రమేష్ ఆంధ్రప్రభ,కూర సంతోష్ నవ తెలంగాణ,పంజా సంపత్ కుమార్ తెలంగాణ రిపోర్టర్,సుంచు బాబు జనం సాక్షి ,తుమ్మనపల్లి నరేందర్ ఆంధ్రప్రభ,రాజూరి విష్ణుదిశా, మల్యాల ప్రసాద్ ఆంధ్రప్రభ,ఎల్లాల నర్సారెడ్డి తెలంగాణ పత్రిక,సంఘం గౌరవ సలహాదారులుగా రాపల్లి సంతోష్ కుమార్ నమస్తే తెలంగాణ,నిమ్మ బాలచందర్ రెడ్డి సాక్షి,ఆసరి మహేష్ సాక్షి జిల్లా క్రైమ్ స్టాఫర్ లతోపాటు న్యాయ సలహాదారుడుగా గొట్టే కిరణ్ కుమార్ లను నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా ప్రకటించారు. టెంజు జిల్లా కమిటీ అధ్యక్షుడు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు చల్లా ప్రసాద్ రెడ్డి మహమ్మద్ ఇస్మత్, ప్రధానకార్యదర్శి ఎం.డి. అజీం, కోశాధికారి యస్.డి. కలీం ,కార్యనిర్వాహక కార్యదర్శి దారం కృష్ణ ,సంయుక్త కార్యదర్శి కోడం గంగాధర్,ప్రచార కార్యదర్శి గా బత్తిని శ్రీధర్,కార్యవర్గ సభ్యులు గా మహమ్మద్ సలావుద్దీన్,నక్క రాజు,యాకూబ్,బిట్ల గణేష్,బరిగెల రమేష్,బ్రాహ్మణపల్లి సాయికిరణ్, మామిడిశెట్టి దినేష్ కత్తి రాజు లను ప్రకటించారు.

# తర్వాతి లక్ష్యం ఆసియా క్రీడలే



మన్‌ప్రీత్ సింగ్

జట్టులో మన్‌ప్రీత్ సభ్యుడు.

2026 ఆసియా క్రీడల్లో సత్తా చాటడమే తన తర్వాతి ప్రధాన లక్ష్యమని భారత హాకీ జట్టు సీనియర్ ఆటగాడు మన్‌ప్రీత్ సింగ్ అన్నాడు. జట్టులో కొనసాగాలంటే ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవాలని 32 ఏళ్ల ఈ మిడ్‌ఫీల్డర్ తెలిపాడు. “2024 పారిస్ ఒలింపిక్స్, ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత నా కెరీర్‌ను మరింత కాలం పొడిగించుకోవాలన్న ఆలోచన కలిగింది. ఇది సాధ్యం కావాలంటే ఫిట్‌నెస్‌ను మెరుగుపరుచుకోవాలి. జట్టులో యువ ఆటగాళ్లతో పోటీపడాలి. అందుకే ఈ దిశగా కృషి చేస్తున్నా. స్వీట్లు తినడం ఆపేశాను. హై ప్రొటీన్ ఆహారమే తీసుకుంటున్నా. ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోనే నాకు స్ఫూర్తి. అతడు 40 ఏళ్ల వయసులోనూ గొప్ప ఫిట్‌నెస్‌తో ఉన్నాడు. జట్టులో ఆటగాళ్లంతా మెరుగైన ఫిట్‌నెస్‌తో ఉండడం వల్లే గత రెండు ఒలింపిక్స్‌లో బలమైన జట్లను ఓడించగలిగాం. 2026 ఆసియా క్రీడల్లో రాణించడమే నా తదుపరి లక్ష్యం. ఆసియాకప్‌లో భారత్ సత్తా చాటితే వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్ బెర్తు సంపాదించొచ్చు” అని మన్‌ప్రీత్ తెలిపాడు. ఇప్పటిదాకా 402 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన మన్‌ప్రీత్.. దిలీప్ టిర్కీ (412) తర్వాత అత్యధిక మ్యాచ్‌ల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఘనత సాధించాడు. 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో చరిత్రాత్మక కాంస్య పతకాలు నెగ్గిన భారత జట్టులో మన్‌ప్రీత్ సభ్యుడు.

# పంత్‌కు క్షమాపణ చెప్పా




లండన్: ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో తన డెలివరీకి గాయపడ్డ భారత బ్యాటర్ రిషబ్ పంత్‌కు క్షమాపణలు చెప్పానని ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ క్రిస్ వోక్స్ తెలిపాడు. అతడి ఉదారత తనను కదిలించిందని చెప్పాడు. మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు సందర్భంగా వోక్స్ బంతి పాదానికి తగలడంతో పంత్ గాయపడ్డాడు. నడవడమే కష్టంగా ఉన్నా తిరిగి రెండో రోజు బ్యాటింగ్‌కు దిగాడు. ఇక వోక్స్ అయిదో టెస్టులో స్థానభ్రంశం చెందిన భుజానికి కట్టుతో ఆఖరి రోజు బ్యాటింగ్‌కు వచ్చాడు. గాయాలతో ఆడిన ఈ ఇద్దరు అందరి మన్ననలు పొందారు. ‘‘రిషబ్ పంత్.. సెల్యూట్ ఎమోజితో ఇన్‌స్టాగ్రామ్‌లో నా ఫొటో పెట్టడం చూశా. కృతజ్ఞతలు చెబుతూ అతడికి బదులిచ్చా. పాదం ఎలా ఉందని అడిగా” అని ఓ ఇంటర్వ్యూలో వోక్స్ చెప్పాడు. ఆ తర్వాత పంత్ తనకో వాయిస్ సందేశం పంపాడని తెలిపాడు. ‘‘అంతా బాగుందని ఆశిస్తున్నా. నువ్వు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ఏదో ఒక రోజు మళ్లీ కలుద్దాం” అని పంత్ అన్నాడని వోక్స్ చెప్పాడు. పంత్ కాలి గాయానికి కారణమైనందుకు అతడికి క్షమాపణ చెప్పానని తెలిపాడు. గాయంతోనూ బ్యాటింగ్‌కు వచ్చినందుకు భారత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తనకు అభినందనలు తెలిపాడని వోక్స్ వెల్లడించాడు. తాను బ్యాటింగ్‌కు దిగకూడదని ఎప్పుడూ అనుకోలేదని పేర్కొన్నాడు.

# ఆసియా కప్‌తోపాటు ఆ సిరీస్‌కూ రిషబ్ పంత్ దూరం?




ఇంగ్లాండ్‌తో టెస్ట సిరీస్‌ను 2-2తో ముగించిన టీమ్‌ఇండియా స్వదేశానికి చేరుకుంది. ఈ నెలలో భారత జట్టుకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఎలాంటి సిరీస్‌లు లేవు. సెప్టెంబరు 9న మొదలుకానున్న ఆసియా కప్‌తో (%ూంఱ జబజూ% 2025) టీమ్‌ఇండియా మళ్లీ వరుస మ్యాచ్‌లతో బిజిబిజీగా మారనుంది. టీ20 ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్‌కు మరో రెండు, మూడు వారాల్లో జట్టును ప్రకటించే అవకాశముంది. అయితే, ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో బ్యాటింగ్ చేస్తూ గాయపడ్డ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఈ టోర్నీకి దూరమవడం ఖాయంగా కనిపిస్తోంది. అతనికి సర్జరీ అవసరం లేదని వైద్యులు చెప్పినట్లు సమాచారం. కానీ, పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఆరు వారాలు విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది.సెప్టెంబరు 28న జరిగే ఫైనల్‌తో ఆసియా కప్ ముగియనుంది. అక్టోబర్ 2-14 మధ్య స్వదేశంలో వెస్టిండీస్‌తో భారత్ రెండు టెస్టులు (అహ్మదాబాద్, దిల్లీలో) ఆడనుంది. ఈ సిరీస్‌లో కూడా పంత్ బరిలోకి దిగేది అనుమానంగా కనిపిస్తోంది. పంత్ ఆడకపోతే ధ్రువ్ జురెల్ ప్రధాన వికెట్‌కీపర్‌గా ఉంటాడు. అక్టోబర్‌లోనే భారత జట్టు వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఆసీస్‌తో జరిగే మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌తో పంత్ రీ ఎంట్రీ ఇచ్చే అవకాశముంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో రిషబ్ అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌లు ఆడి రెండు సెంచరీలు, మూడు అర్ధ శతకాలతో 479 పరుగులు చేశాడు.

# నన్ను జట్టు నుంచి రిలీజ్ చేయండి.. రాజస్థాన్ రాయల్స్‌కు సంజు శాంసన్ రిక్వెస్ట్




రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంతో సంజు శాంసన్ కు పొసగట్లేదని కొంతకాలంగా వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. సంజుని తీసుకోవడానికి చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ ముందు శాంసన్ రెండు ఆప్షన్లు పెట్టినట్లు సమాచారం. తనని ట్రేడ్ చేయాలని లేదా వేలంలో పాల్గొనేందుకు వీలుగా జట్టు నుంచి రిలీజ్ చేయాలని అధికారికంగా రిక్వెస్ట్ చేశాడట.‘‘సంజు శాంసన్, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం మధ్య తీవ్రమైన విభేదాలు తలెత్తాయన్నది వాస్తవం. శాంసన్ తనను వేలంలోకి పంపాలని లేదా ట్రేడ్ చేయాలని అధికారికంగా అభ్యర్థించాడు. సంజు ఆర్‌ఆర్ ఫ్రాంఛైజీతో కొనసాగాలని కోరుకోవడం లేదని అతని కుటుంబ సభ్యులు బహిరంగంగా చెబుతున్నారు. అతనితో క్లోజ్‌గా ఉండే కొంతమంది క్రికెటర్లు కూడా ఫ్రాంఛైజీతో అతని సంబంధం గతంలో ఉన్నట్లుగా లేదని చెబుతున్నారు” అని జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. 2021 శాంసన్ రాజస్థాన్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. గతేడాది మెగా వేలానికి ముందు ఫ్రాంఛైజీ అతడిని రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది.

# సిరాజ్‌కు తగినంత గుర్తింపు దక్కలేదు




ఇంగ్లండ్ టూర్‌లో భారత ఆటగాళ్ల ప్రదర్శన అద్భుతమని దిగ్గజం సచిన్ టెండూల్కర్ కొనియాడాడు. అనూహ్య ప్రదర్శనతో అలరించిన పేసర్ మహ్మద్ సిరాజ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. వాస్తవంగా అతడికి దక్కాల్సినంత గుర్తింపు దక్కలేదన్నాడు. ‘మైదానంలో అతడి వ్యవహారశైలి నాకెంతో నచ్చుతుంది. ఎన్ని ఓవర్లు బౌల్ చేసినా అలుపనేదే కనపడదు. ఓ పేసర్ ఇంత ఉత్సాహంగా ఉండడం ఏ బ్యాటర్‌కూ నచ్చదు. చివరి రోజు వరకు సిరాజ్ అదే జోష్‌ను కొనసాగించాడు. సిరీసలో వెయ్యి బంతులు వేసినా.. అతడు పేస్ తగ్గకుండా గంటకు 145 కి.మీ. వేగంతో బౌలింగ్ చేయగలడని కామెంటేటర్లు చెప్పడం విన్నా. అది అతడి పోరాట తత్వానికి నిదర్శనం. ఓవల్ టెస్ట్ చివరి రోజు సిరాజ్ ప్రదర్శనను ఎంత పొగిడినా తక్కువే’ అని సచిన్ అన్నాడు. సిరాజ్ ఇప్పుడు రాణిస్తున్నట్టే ఇంతకుముందూ అద్భుతంగా బౌల్ చేస్తూనే ఉన్నాడని, అయితే అతని ప్రతిభకు తగిన గుర్తింపు మాత్రం లభించలేదని సచిన్ చెప్పాడు. ఇక ఓపెనర్ యశస్వీ జైస్వాల్ కూడా పరిణతి చెందిన ఆటను ప్రదర్శించాడని ప్రశంసించాడు. చివరి టెస్ట్‌లో బ్యాటింగ్‌కు కష్టమైన పిచ్‌పై సెంచరీ చేయడం అసాధారణమన్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎంతో ప్రశాంతంగా జట్టును నడిపించాడని సచిన్ కొనియాడాడు. భారత జట్టు గొప్ప ప్రదర్శనలో రాహుల్ కూడా కీలకపాత్ర పోషించాడని తెలిపాడు.

# రాజస్థాన్‌ను వీడనున్న శాంసన్




న్యూఢిల్లీ: మేనేజ్‌మెంట్‌తో తీవ్ర విభేదాల నేపథ్యంలో కెప్టెన్ సంజూ శాంసన్.. రాజస్థాన్ రాయల్స్ జట్టును వీడడానికి సిద్ధమయ్యాడని సమాచారం. తనను ట్రేడ్ లేదా వేలంలోపాల్గొనేందుకు రిలీజ్ చేయమని ఫ్రాంచైజీని సంజూ కోరాడట. అతడు రాజస్థాన్ జట్టులో కొనసాగడానికి ఇష్టపడడం లేదని శాంసన్ కుటుంబ సభ్యులు కూడా బహిరంగంగానే చెబుతున్నారు. 2025 మెగా వేలానికి ముందు శాంసన్‌ను రాజస్థాన్ రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకొంది. 2021 నుంచి ఐపీఎల్‌లో రాయల్స్ తరఫున సంజూ 149 మ్యాచ్‌లు ఆడాడు. కాగా, ట్రేడింగ్‌లో శాంసన్‌ను తీసుకోవడానికి చెన్నై సూపర్ కింగ్స్ ప్రయత్నాలు చేస్తున్నదన్న వార్తలు వస్తున్నాయి.

# ఆంధ్రప్రదేశ్‌లో బంగారం ఉత్పత్తి ఈ ఏడాదిలోనే



హైదరాబాద్,ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి బంగారం గనిలో ఈ సంవత్సరాంతానికి బంగారం ఉత్పత్తి మొదలు కానున్నట్లు తెలుస్తోంది. మనదేశంలో, ప్రైవేటు రంగంలో తొలి బంగారం గని ఇదే కావడం ప్రత్యేకత. దక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (డీజీఎంఎల్) అనే కంపెనీకి అనుబంధ సంస్థ అయిన జెమైసోర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, జొన్నగిరి బంగారం గనిని అభివృద్ధి చేస్తోంది. దీని కోసం ఇప్పటికే 250 ఎకరాలకు పైగా భూమిని సేకరించడంతో పాటు ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. ప్రాసెసింగ్ ప్లాంట్ పనులు దాదాపు 60% పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రయోగాత్మక కార్యకలాపాలు ఇప్పటికే మొదలయ్యాయి. ఈ ప్లాంట్ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో జరిగితే ఏటా 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని అంచనా. ఇప్పటి వరకు ఈ గనిపై రూ.200 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు దక్కన్ గోల్డ్ మైన్స్ గతంలో వెల్లడించింది. ఇతర జిల్లాల్లోనూఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోనూ కొన్ని బంగారం గనులను గుర్తించి, అభివృద్ధి చేసే ప్రయత్నాలు కొంతకాలంగా జరుగుతున్నాయి. ఈ గనులను తవ్వేందుకు ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఎండీసీ లిమిటెడ్ ఆసక్తిగా ఉంది. కొంతకాలం క్రితం ఈ గనులను తమకు అప్పగించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్ఎండీసీ కోరింది. ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. జొన్నగిరి గనులతో పాటు, ఈ గనులు కూడా అభివృద్ధి చేసిన పక్షంలో ఆంధ్రప్రదేశ్‌కు బంగారం గనుల రాష్ట్రంగా జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుంది. ఆఫ్రికాలో లిథియమ్ గనులు

దక్కన్ గోల్డ్ మైన్స్ మనదేశంలో వివిధ ప్రాంతాల్లో గనులు నిర్వహిస్తోంది. ఈ సంస్థ తాజాగా ఆఫ్రికాలోని మొజాంబిక్‌లో లిథియమ్ గనులు కొనుగోలు చేసింది. దీని కోసం మాగ్నిఫికా గ్రూప్ ఆఫ్ మొజాంబిక్‌తో కలిసి దక్కన్ గోల్డ్ మొజాంబిక్ ఎల్‌డీఏ అనే జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేసింది. ఇందులో దక్కన్ గోల్డ్ మైన్స్‌కు 51% వాటా ఉంటుంది. భవిష్యత్తులో ఈ వాటాను 70 శాతానికి పెంచుకునే అవకాశం ఉంది. రోజుకు 100 టన్నుల లిథియమ్, టాంటలమ్, ఇతర ఖనిజాలను ప్రాసెస్ చేసే సామర్థ్యం కల ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారు. బంగారం గనుల కోసం పోటీరాజస్థాన్‌లో 2 బంగారం గనుల కోసం అగ్రశ్రేణి సంస్థలు పోటీ పడుతున్నాయి. వేదాంతా గ్రూపు సంస్థ అయిన హిందూస్థాన్ జింక్, జిందాల్ పవర్, జేకే సిమెంట్ ఇందులో ఉన్నాయి. రాజస్థాన్‌లోని కంక్రియా గారా గోల్డ్ బ్లాక్, భూకియా–జగ్‌పురా గోల్డ్ బ్లాక్‌లను రాజస్థాన్ ప్రభుత్వ గనుల శాఖ వేలం వేస్తోంది.

# మదుపు చేయాలి.. లక్ష్యం చేరేదాకా



స్టాక్ మార్కెట్లు కొంత అనిశ్చితితో ఉన్నప్పటికీ గరిష్ఠ స్థాయిల వద్ద కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈక్విటీల్లో ప్రత్యక్షంగా మదుపు చేస్తున్న వారి సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతోంది. అదే సమయంలో పరోక్షంగా షేర్లలో మదుపు చేసేందుకు వస్తున్న మ్యూచువల్ ఫండ్ మదుపరులూ పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఫండ్ మదుపరులు పెట్టుబడులు ప్రారంభించేటప్పుడు ఏం జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం. దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణానికి మించిన రాబడిని ఆర్జించాలంటే.. మ్యూచువల్ ఫండ్లలో క్రమానుగత పెట్టుబడులు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. షేర్ల మాదిరిగా వీటిని క్రమం తప్పకుండా గమనించాల్సిన అవసరం లేదు. నెలనెలా నిర్ణీత మొత్తాన్ని పెట్టుబడి కోసం కేటాయించవచ్చు. ఈ ఫండ్లలో కొన్నింటిలో నష్టభయం ఎక్కువగా ఉంటుంది. మరికొన్ని సురక్షితంగా ఉంటాయి. కొన్ని దీర్ఘకాలం కోసం ఎంచుకోవాలి. మరికొన్ని స్వల్ప, మధ్యస్థ కాలాలకు అనుకూలంగా ఉంటాయి. ఏ తరహా ఫండ్లు ఎంచుకున్నప్పటికీ.. ఎంతోకొంత నష్టభయం మాత్రం తప్పకుండా ఉంటుంది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువ. అధిక రాబడికీ వీలుంటుంది. స్వల్ప నష్టభయం ఉన్న పథకాల్లో మదుపు చేసినప్పుడు ఆరు నెలల నుంచి మూడేళ్ల వరకూ కొనసాగించవచ్చు. అదే అధిక నష్టభయం ఉన్న పథకాల్లో పెట్టుబడి పెడితే.. కనీసం మూడు నుంచి అయిదేళ్ల వరకూ దాన్ని కొనసాగించాలి. అప్పుడే మార్కెట్ అస్థిరతను తట్టుకొని, లాభాలను సాధించేందుకు వీలుంటుంది. లాభంపై పన్ను లేకుండా..

మ్యూచువల్ ఫండ్ పథకాల్లో ఈక్విటీ, డెట్ పథకాలకు వేర్వేరుగా పన్ను గణిస్తారు. నిర్ణీత డెట్ ఫండ్ల నుంచి వచ్చిన లాభాలను వ్యక్తిగత ఆదాయంలో కలిపి చూపించి, వర్తించే శ్లాబుల ప్రకారం పన్ను చెల్లించాలి. అదే ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల నుంచి వచ్చిన లాభాలను ఏడాది లోపు స్వీకరిస్తే.. ఆ మొత్తంపై 15 శాతం స్వల్పకాలిక మూలధన రాబడి పన్ను చెల్లించాలి. ఏడాదికి మించి కొనసాగించినప్పుడు దీర్ఘకాలిక మూలధన రాబడిగా పరిగణిస్తారు. అప్పుడు ఏడాదికి రూ.1,00,000కు మించి వచ్చిన లాభాలపై 10 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మినహాయింపుతోపాటు.. ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టి, పన్ను ఆదా చేసుకోవాలని భావించేవారు ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు (ఈఎల్ఎస్ఎస్) లేదా క్లోజ్డ్ ఎండెడ్ ఫండ్ పథకాల్లో మదుపు చేయాలి. ఈఎల్ఎస్ఎస్‌లకు మూడేళ్ల లాకిన్ ఉంటుంది. క్లోజ్డ్ ఎండెడ్ పథకాల్లో పెట్టుబడి పెట్టినప్పుడు, నిర్ణీత కాలంపాటు కొనసాగించాల్సి ఉంటుంది. వీటిలో సాధారణంగా మూడు నుంచి అయిదేళ్ల వరకూ పెట్టుబడిని వెనక్కి తీసుకునేందుకు ఉండదు. కాబట్టి, మీ పెట్టుబడుల్లో కొంత మొత్తాన్ని ఈ తరహా పథకాల్లో మదుపు చేసేందుకు ప్రయత్నించవచ్చు. వీటిలో క్రమానుగత పెట్టుబడి విధానంలో దీర్ఘకాలం పెట్టుబడులు కొనసాగిస్తే.. పన్ను ప్రయోజనాలతోపాటు, మంచి రాబడినీ సొంతం చేసుకోవచ్చు. రుసుములు చూసుకోండికొన్ని పథకాల్లో అమ్మకపు రుసుము (ఎగ్జిట్ లోడ్) ఉంటుంది. ఉదాహరణకు కొన్ని ఈక్విటీ ఫండ్లు పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి ఏడాదిలోపు యూనిట్లను విక్రయిస్తే.. 1 శాతం వరకూ రుసుమును వసూలు చేస్తాయి. మీరు యూనిట్లను రిడీమ్ చేస్తున్న విలువపై ఈ అమ్మకపు రుసుము వర్తిస్తుంది. కాబట్టి, అధిక రాబడి రావాలంటే.. కనీసం ఎగ్జిట్ లోడ్ వ్యవధి ముగిసే వరకైనా పెట్టుబడులను కొనసాగించడం మంచిది. రాబడి మాటేమిటి? మీరు పెట్టుబడి పెట్టిన ఫండ్ పనితీరు సరిగా లేనప్పుడు పెట్టుబడులు వెనక్కి తీసుకోవాలని అనుకుంటారు.. మార్కెట్ పరిస్థితుల కారణంగా తక్కువ రాబడిని ఇచ్చే అవకాశం ఉంది. సూచీలు కుదుటపడ్డాక వేగంగా కోలుకుంటాయి. కాబట్టి, వెంటనే నిర్ణయానికి రాకుండా దీర్ఘకాలంలో ఫండ్ పనితీరు ఎలా ఉందో చూడండి. అదే విభాగంలోని ఇతర ఫండ్లతో పోల్చి చూడండి. ప్రామాణిక సూచీని అందుకోవడంలో విఫలం అయితే.. దాన్ని వదిలించుకునే ప్రయత్నం చేయండి. సూచీలకు అనుగుణంగానే రాబడిని అందిస్తుంటే కొంత కాలం వేచి చూడొచ్చు.

మీరు పెట్టుబడిని ప్రారంభించేటప్పుడే, దానికి ఒక లక్ష్యాన్ని అనుసంధానం చేయండి. ఎంచుకున్న పథకంలో అనుకున్న మొత్తం జమ అయ్యేదాకా వేచి చూడండి. చిన్న అవసరాల కోసం దీర్ఘకాలిక పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం సరికాదు. ఆశించిన మొత్తం సమకూరినప్పుడు ఆ ఫండ్ నుంచి పెట్టుబడిని వెనక్కి తీసుకోవాలి. అప్పుడూ అవసరం ఉన్నంత మొత్తమే తీసుకోవడం ఉత్తమం.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి ఈవీ రాక ఆలస్యం? కారణం ఇదే..


దేశీయంగా విద్యుత్ ద్విచక్ర వాహనాలకు ఆదరణ పెరుగుతోంది. ఏయేటికాయేడు వీటి అమ్మకాలు ఊపందుకుంటున్నాయి. ఈ విషయంలో స్కూటర్లదే హవా. కొన్ని విద్యుత్ మోటార్ సైకిళ్లు అందుబాటులో ఉన్నా.. అమ్ముడవుతున్నవి మాత్రం పరిమితి సంఖ్యలోనే. అవి కూడా రివోల్ట్, హాప్ ఎలక్ట్రిక్ వంటి స్టార్టప్ కంపెనీలు తయారుచేసినవే. ఈ విషయంలో పెద్ద పెద్ద కంపెనీలు ఇంకా రంగ ప్రవేశం చేయాల్సిఉంది. ఇందుకోసం బైక్ ప్రియులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశీయంగా బుల్లెట్, క్లాసిక్ 350, హంటర్ వంటి మోటార్ సైకిళ్లను విక్రయిస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ సైతం విద్యుత్ మోటార్‌సైకిల్‌ను తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. 2025 నాటికి తమ తొలి విద్యుత్ మోటార్ సైకిల్‌ను తీసుకొస్తామని ఇదివరకే ప్రకటించింది. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ మరింత ఆలస్యం కానుంది. ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తీసుకొచ్చే ఆలోచన ఉన్నప్పటికీ.. ఆ విషయంలో తాము తొందరపడడం లేదని రాయల్ ఎన్‌ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ లాల్ అన్నారు. ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అందుకు గల కారణాలను తెలిపారు. విద్యుత్ మోటార్ సైకిల్ తయారీకి పెద్ద బ్యాటరీలు అవసరమన్నారు. ప్రస్తుతం బ్యాటరీలు సైజు పరంగా పెద్దగా ఉన్నాయని, వాటి బరువు కూడా అధికంగా ఉంటోందని పేర్కొన్నారు. ఖరీదు కూడా ఎక్కువేనని, దీనివల్ల పెట్రోల్ ద్విచక్ర వాహనాలతో పోలిస్తే ఖరీదు బాగా




పెరిగిపోతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెద్దగా ఏర్పడలేదని చెప్పారు. బ్యాటరీల బరువు తగ్గి, వాటి ధరలు అందుబాటులోకి వచ్చేవరకు ఆశించిన స్థాయిలో డిమాండ్ ఉండకపోవచ్చన్నారు. ప్రస్తుతానికి తాము సొంతంగా ఓ ఎలక్ట్రిక్ విద్యుత్ మోటార్ సైకిల్‌ను అభివృద్ధి చేస్తున్నామని లాల్ తెలిపారు. స్పెయిన్‌కు చెందిన స్టార్క్ మోటార్ సైకిల్‌తో మరో ప్రాజెక్ట్‌పై పని చేస్తున్నామని చెప్పారు. అయితే, వీటిని ఎప్పుడు లాంచ్ చేసేదీ మాత్రం వెల్లడించలేదు. స్టార్క్ ఫ్యూచర్ కంపెనీతో 2022లో రాయల్ ఎన్‌ఫీల్డ్ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది.

# క్రెడిట్ స్కోరు పెరగాలంటే

బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఒక వ్యక్తికి రుణాన్ని ఇచ్చేటప్పుడు ముఖ్యంగా పరిశీలించేది క్రెడిట్ స్కోరు. రుణగ్రహీత చరిత్ర, అతని అర్హతను తెలుసుకునేందుకూ ఇది ఉపయోగపడుతుంది. క్రెడిట్ స్కోరు 750కి మించి ఉన్నప్పుడు మంచి రుణగ్రహీతగా పరిగణిస్తాయి. తక్కువగా ఉన్నప్పుడు రుణాలు ఆమోదించడంలో ఇబ్బందులు రావచ్చు. మంచి క్రెడిట్ స్కోరున్నప్పుడు రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను పొందడం సులభం అవుతుంది. దరఖాస్తుల ఆమోదమూ సజావుగా సాగుతుంది. ఇతర ధ్రువీకరణల మాదిరిగా ఇదీ కీలకమే. రుణ మొత్తం, వ్యవధి, వడ్డీ ఇతర పలు అంశాలను నిర్ణయించడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. దేశంలో చాలా బ్యాంకులు 750కి మించి స్కోరున్నప్పుడే రుణాలు ఇవ్వాలనే నిబంధనను పాటిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు రుణగ్రహీతలకు 700 స్కోరున్నప్పుడూ రుణాలను అందిస్తాయి. కానీ, 750కి మించి స్కోరున్న వారితో పోలిస్తే అధిక వడ్డీ రేటును వసూలు చేస్తాయి. మంచి స్కోరున్న వారు రుణాలను సులభంగా తిరిగి చెల్లిస్తారనే నమ్మకమే ఇందుకు కారణం. తక్కువ క్రెడిట్ స్కోరుతో ఇబ్బంది ఎదురవుతున్న వారు కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా క్రమంగా స్కోరును పెంచుకునేందుకు వీలవుతుంది. అవేమిటంటే.. సమీక్షించండి.. ఒక సమస్యకు సరైన పరిష్కారం కావాలంటే.. దానికి మూలాన్ని కనిపెట్టాలి. క్రెడిట్ స్కోరు విషయంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది. స్కోరును మెరుగుపర్చేందుకు ప్రయత్నించే ముందు, తక్కువ క్రెడిట్ స్కోరుకు కారణాలను అన్వేషించండి. రుణ వాయిదాల చెల్లింపుల్లో ఆలస్యం, క్రెడిట్ కార్డు బిల్లులను సకాలంలో చెల్లించకపోవడం, హామీలేని రుణాల సంఖ్య ఎక్కువగా ఉండటం లాంటివి ప్రధానంగా స్కోరు తగ్గేందుకు కారణం అవుతాయి. మీ స్కోరు తగ్గడానికి కారణాలు తెలుసుకునేందుకు మీ క్రెడిట్ స్కోరును క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఉండండి. ఆర్థిక క్రమశిక్షణ.. మీ బాకీలను సకాలంలో చెల్లించడం ద్వారా మీ క్రెడిట్ స్కోరును పెంచుకోవచ్చు. ఈ విషయంపై కాస్త దృష్టి సారించాలి. వాయిదాలను ఆలస్యం చేయడం మీకు అలవాటైతే.. ఆ పద్ధతిని మార్చుకోవాలి. ఈఎంఐలు, క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులో ఆలస్యమైతే.. రుసుములు, వడ్డీ భారమే కాకుండా మీ స్కోరూ తగ్గుతుంది. గడువు తేదీల్లోనే చెల్లింపులు పూర్తయ్యేలా వీలును బట్టి, గడువు తేదీ నాడు బ్యాంకు ఖాతా నుంచి నేరుగా చెల్లింపు (ఆటోమేట్ పేమెంట్) ఏర్పాటు చేయండి. అధిక సంఖ్యలో రుణాలు.. అతి ఎప్పుడూ మంచిది కాదు. రుణాల విషయంలోనూ దీన్ని పాటించాలి. మీ రుణ పరపతిని



చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాలి. అవసరం లేకపోయినా అప్పులు తీసుకోవడం ఎప్పుడూ సరికాదు. ఒకేసారి అనేక రుణాల కోసం దరఖాస్తు చేసినప్పుడూ మీకు అనుకున్న మొత్తం రాకపోవచ్చు. ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోరు కావాలంటే ముందుగా ఇప్పటి వరకూ ఉన్న రుణాలను పూర్తిగా తీర్చేయండి. ఒకే వ్యవధిలో బహుళ రుణాలకు దరఖాస్తు చేయడం వల్ల డబ్బు అవసరాల కోసం ఎప్పటికప్పుడు అప్పు చేస్తున్నారనే భావనకు దారితీస్తుంది. హామీతోనూ..

క్రెడిట్ స్రోరు పెరిగేందుకు రుణాల మిశ్రమమూ చూసుకోవాలి. ఎక్కువ మొత్తంలో క్రెడిట్ కార్డు బిల్లు, వ్యక్తిగత రుణాలవంటి హామీ రహిత అప్పులు తీసుకోవద్దు. కొన్ని హామీతో ఉన్నవీ ఉండాలి. గృహ, వాహన, బంగారం రుణాలు ఇందుకు ఉదాహరణ. ఈ రెండు తరహా రుణాలున్నప్పుడే స్కోరు పెరిగేందుకు వీలవుతుంది. పాత వాటిని.. మీ రుణ చరిత్ర, క్రెడిట్ స్కోరు స్థిరంగా కొనసాగాలంటే.. పాత బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డులను నిర్వహించడమే మంచిది. కొత్త వాటితో స్కోరును వేగంగా పెంచుకోలేం. కాబట్టి, పాత కార్డులను రద్దు చేసుకునే విషయంలో ఆచితూచి వ్యవహరించండి. నిపుణులతో మాట్లాడండి.. స్కోరు మెరుగయ్యేందుకు మీకు అందుబాటులో ఉన్న ప్రతి విషయాన్నీ ప్రయత్నించాలి. అనుమానాలు ఉన్నప్పుడు నిపుణులను సంప్రదించాలి. వారి సలహాలు తీసుకోవాలి. మీ ఆర్థిక పరిస్థితిని విశ్లేషించి, స్కోరు పెరిగేందుకు తగిన సహాయాన్ని అందిస్తారు. తక్కువగా ఉన్న క్రెడిట్ స్కోరు ఒక్క రోజులో ఆశించిన స్థాయికి చేరదు. దానికి కొంత సమయం పడుతుంది. ఆర్థిక క్రమశిక్షణతో దీన్ని పెంచుకునేందుకు ప్రయత్నించాలి. అప్పుడే రుణ చరిత్ర, క్రెడిట్ స్కోరు మీకు సానుకూలంగా మారుతుంది.

# క్రెడిట్ కార్డు.. ఇలా తీసుకుందాం

క్రెడిట్ కార్డులు మన రోజువారీ ఆర్థిక లావాదేవీల్లో ఒక భాగం అయ్యాయి. ఇప్పుడు యూపీఐ ఆధారిత చెల్లింపుల కోసమూ వీటిని ఉపయోగించుకునేందుకు వీలవుతోంది. అవసరంలో ఖర్చుల కోసం వాడుకోవడంతోపాటు, డబ్బును ఆదా చేయడంలోనూ ఇవి సహాయం చేస్తాయి. మనకు అనుకూలమైన క్రెడిట్ కార్డును ఎంపిక చేసుకున్నప్పుడే ప్రయోజనాలు బాగుంటాయి. మార్కెట్లో ఎన్నో క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ఏది తీసుకోవాలన్నది నిర్ణయించుకోవడం కష్టమైన పనే. మీ ఖర్చు అలవాట్లకు అనుగుణంగా మీ కోసం పనిచేసే కార్డును ఎంచుకోవడం ముఖ్యం. ఈ నేపథ్యంలో కార్డును తీసుకునేటప్పుడు పరిశీలించాల్సిన విషయాలను చూద్దాం.. ఖర్చు అలవాట్లు.. సాధారణంగా క్రెడిట్ కార్డును ఎంపిక చేసుకునేటప్పుడు చాలామంది తమ ఖర్చు అలవాట్లను పట్టించుకోరు. ప్రతి అవసరానికీ ఒక క్రెడిట్ కార్డును అందిస్తున్న రోజులివి. హోటల్ బిల్లులు, ప్రయాణాలు, నిత్యావసరాలు, ఇ–కామర్స్ వెబ్‌సైట్లలో కొనుగోలు, పెట్రోలు ఇలా పలు అవసరాలకు వినియోగించినప్పుడు రివార్డు పాయింట్లను అందిస్తాయి. మీరు ఎక్కడ అధికంగా ఖర్చు చేస్తున్నారో చూసుకోండి. దీనికోసం రెండు మూడు నెలల ఖర్చుల జాబితాను తీసుకొని పరిశీలించండి. వీటికి అనుగుణంగా రివార్డులు, నగదు వెనక్కిలాంటి ప్రయోజనాలను అందించే కార్డును ఎంపిక చేసుకోండి. వార్షిక రుసుములు..

క్రెడిట్ కార్డులను వినియోగించినప్పుడు వార్షిక రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని కార్డులు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తాయి. దీనికి బదులుగా కొన్ని విలాసవంతమైన ప్రయోజనాలను అందిస్తుంటాయి. వీటిని మీరు ఎంత మేరకు ఉపయోగిస్తారో పరిశీలించండి. అవసరం లేకుండా అధిక రుసుములు ఉన్న కార్డులను తీసుకోవద్దు. వార్షిక రుసుములు లేని వాటిని ఎంపిక చేసుకోవడమే ఎప్పుడూ మంచిది. కొన్ని కార్డులు రుసుములను విధించినా, తర్వాత ఆ మొత్తాన్ని వెనక్కి ఇస్తుంటాయి. వీటినీ పరిశీలించాలి. వడ్డీ రేట్లు.. బిల్లుల చెల్లింపులు ఎప్పుడూ సకాలంలోనే చేయాలి. ఒకవేళ ఆలస్యం చేస్తే.. క్రెడిట్ కార్డు విధించే వడ్డీ అధికంగా ఉంటుందని మర్చిపోవద్దు. కార్డును తీసుకునేటప్పుడు




చాలామంది ఈ విషయాన్ని పట్టించుకోరు. కేవలం రివార్డులు, ఇతర ప్రయోజనాలపైనే దృష్టి పెడతారు. అనుకోని పరిస్థితుల్లో బిల్లు చెల్లించకపోతే.. తక్కువ వార్షిక వడ్డీని విధించే కార్డును ఎంచుకోండి. దీర్ఘకాలిక ప్రయోజనాలు..

కార్డును తీసుకున్నప్పుడు ఒకేసారి కొన్ని రివార్డు పాయింట్లు, బోనస్‌లను అందిస్తుంటాయి. ఇవి తాత్కాలిక ప్రయోజనాలే. రాబోయే రోజుల్లో ఇచ్చే రివార్డులను పరిశీలించాలి. పాయింట్లను ఎలా రిడీమ్ చేసుకోవాలి, వినియోగదారులకు అందిస్తున్న సేవలు ఎలా ఉన్నాయి అనేది చూసుకొని, కార్డును ఎంపిక చేసుకోవాలి. షరతులతో జాగ్రత్త.. దరఖాస్తు చేసే ముందు ఫీజులు, వడ్డీ రేట్లు, రివార్డు పాయింట్ల విధానం, వాటిని ఎలా వాడొచ్చు.. తదితర నిబంధనలు, షరతులను నిశితంగా పరిశీలించండి. కనీస నెలవారీ చెల్లింపు, అదనపు గడువు, విదేశీ లావాదేవీలపై వసూలు చేసే రుసుములనూ చూడండి. ఒకటికి మించి దరఖాస్తులు.. ఒకేసారి ఒకటికి మించి క్రెడిట్ కార్డులకు దరఖాస్తు చేయడం మంచిది కాదు. దీనివల్ల మీ క్రెడిట్ స్కోరు దెబ్బతింటుంది. ప్రతి దరఖాస్తు వివరాలూ మీ రుణ చరిత్ర నివేదికలో కనిపిస్తాయి. ఫలితంగా స్కోరు తాత్కాలిక తగ్గుదలకు కారణమవుతుంది. ఒక కార్డును తీసుకున్న తర్వాతే మరో కార్డుకు దరఖాస్తు చేయండి.

# 13 నెలల గరిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం

దిల్లీ: ఈ ఏడాది ఏప్రిల్‌లో టోకు ద్రవ్యోల్బణం 13 నెలల గరిష్ఠమైన 1.26 శాతానికి చేరింది. ఆహార వస్తువులు.. ముఖ్యంగా కూరగాయల ధరలు పెరగడమే ఇందుకు కారణం. వరుసగా రెండు నెలల పాటు టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం పెరుగుతూ రావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరిలో 0.20%, మార్చిలో 0.53 శాతంగా ఇది నమోదైంది. 2023 ఏప్రిల్‌లో 0.79 శాతంగా ఉంది. 2023 మార్చిలో నమోదైన 1.41% తర్వాత, గత నెలలోనే అధిక ద్రవ్యోల్బణం నమోదైంది. ‘2024 ఏప్రిల్‌లో ఆహార వస్తువులు, విద్యుదుత్పత్తి, ముడి చమురు, సహజ వాయువు ధరలతో పాటు ఆహార ఉత్పత్తుల తయారీ, ఇతర తయారీ ధరలు పెరగడంతో టోకు ద్రవ్యోల్బణం పెరిగింద’ని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంగళవారం పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తంమీద సగటు టోకు ద్రవ్యోల్బణం 3.3 శాతంగా నమోదు కావొచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తోంది. ‘ఆర్‌బీఐ విధానంలో మార్పు ఉండకపోవచ్చు’: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తదుపరి ద్రవ్య పరపతి విధాన సమీక్ష జూన్ 5–7 తేదీల్లో జరగనుంది. వడ్డీరేట్ల నిర్ణయం విషయంలో రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ఆర్‌బీఐ పరిగణనలోకి తీసుకుంటుంది.

# టాలీవుడ్‌లో... పీరియాడిక్ కథల జోరు

కొత్తదనం పంచే క్రమంలో కాలాన్ని వెనక్కి తిప్పుతున్నారు మన కథానాయకులు. కథలతో పాటుగా ప్రేక్షకుల్ని టైమ్ మిషన్




ఎక్కించి.. గత కాలానికి తీసుకెళ్లి వినోదాల విందు వడ్డించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడీ తరహా పీరియాడిక్ కథల జోరు తెలుగులో మరింత ఊపందుకుంది. పలువురు అగ్రతారలతో పాటు కుర్రహీరోలు ఈ కథలతోనే సినీ ప్రియుల్ని మురిపించేందుకు సమాయత్తమవుతున్నారు. మరి ఇలా పీరియాడిక్ సినిమాలతో సందడి చేయనున్న ఆ తారలెవరు? వారి కొత్త చిత్ర విశేషాలేంటి? చూసేద్దాం పదండి..

చరిత్ర పుటల్లోకి తీసుకెళ్లి కథలు చెప్పడంలో తెలుగు చిత్రసీమ ఎప్పుడూ ముందే ఉంటుంది. అయితే ఇప్పుడా పీరియాడిక్ కథల జోరు టాలీవుడ్‌లో మునుపటితో పోలిస్తే రెట్టింపయ్యింది. ఈతరం ప్రేక్షకులు ఆనాటి నేపథ్యాలు.. అప్పటి సాంఘిక, సామాజిక జీవన పరిస్థితులు తెలుసుకునేందుకు ఎక్కువ ఆసక్తి కనబరుస్తుండటంతో.. వారి అభిరుచుల్ని దృష్టిలో పెట్టుకునే మన కథానాయకులు





ఆ తరహా కథలతో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ఇప్పుడు మిగిలిన చిత్రసీమలతో పోలిస్తే తెలుగులో పీరియాడిక్ సినిమాల సందడి ఎక్కువైంది. 'బాహుబలి', 'ఆదిపురుష్' చిత్రాల కోసం చరిత్ర పుటలు తిరగేశారు కథానాయకుడు ప్రభాస్. ఇప్పుడాయన 'కల్కి 2898ఎ.డి' కోసం టైమ్ మిషన్ ఎక్కి ప్రేక్షకుల్ని భవిష్యత్తులోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో హను రాఘవపూడి చిత్రం ఒకటుంది. ఇప్పుడీ చిత్రం కోసం మరోసారి గతంలోకి ప్రయాణించనున్నారు ప్రభాస్. ఇది చారిత్రక అంశాలతో నిండిన ఫిక్షనల్ పీరియాడిక్ లవ్-యాక్షన్ డ్రామాగా ఉండనున్నట్లు హను ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా జులై నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ దక్కించుకున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన త్వరలో బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. ఇదీ పీరియాడిక్ టచ్‌తో ఉన్న స్పోర్ట్స్ డ్రామాగానే ఉండనున్నట్లు సమాచారం. పూర్తిగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ సినిమా రా, రస్టిక్‌గా ఉండనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇది జులై నెలాఖరు నుంచి చిత్రీకరణ



విజయ్ దేవరకొండ




సాయి దుర్గా తేజ్

ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది.

ఇటీవల కాలంలో నాని నుంచి వచ్చిన విజయవంతమైన చిత్రాల్లో 'దసరా' ఒకటి. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ ముందు భారీ వసూళ్లు కొల్లగొట్టింది. ఇప్పుడిదే కలయికలో మరో సినిమా రానుంది. ఇది నానికి 33వ చిత్రం. ఇదీ ఓ విభిన్నమైన పీరియాడిక్ యాక్షన్ కథాంశంతోనే ముస్తాబు కానుంది. దీంట్లో నాని ప్రజా నాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై థ్రిల్లర్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్ ఒకటుంది. 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రమిది. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ ఓ వీరుడిగా కనిపించనున్నారు. పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా అక్టోబరులో సెట్స్‌పైకి వెళ్లనుంది. 'విరూపాక్ష', 'బ్రో' సినిమాలతో వరుస విజయాలందుకుని జోరు మీదున్నారు సాయిదుర్గా తేజ్. ఇప్పుడాయన రాకేశ్ అనే కొత్త దర్శకుడితో ఓ చిత్రం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఇది 1940ల నేపథ్యంలో సాగే ఓ విభిన్నమైన కథాంశంతో రూపొందనున్నట్లు తెలిసింది. దీంట్లో తేజ్ మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త లుక్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. నిరంజన్‌రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా జులైలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఇక మరో మెగా హీరో వరుణ్‌తేజ్ ప్రస్తుతం చేస్తున్న 'మట్కా' కూడా పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రమే. కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా 1950 - 1980ల మధ్య కాలంలో జరిగే కథగా ఉండనుంది. యథార్థ సంఘటనలతో అల్లుకున్న ఈ కథ వైజాగ్ నేపథ్యంగా సాగనుంది. గతేడాది 'ఏజెంట్'తో చేదు ఫలితాన్ని అందుకున్నారు యువ హీరో అఖిల్ అక్కినేని. ఇప్పుడాయన తదుపరి సినిమాని కొత్త దర్శకుడు అనిల్‌తో పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇదీ ఓ ఆసక్తికరమైన పీరియాడిక్ యాక్షన్ డ్రామాగానే ముస్తాబు కానున్నట్లు తెలిసింది. ఈ సినిమా కోసం ఇప్పటికే అఖిల్ తన లుక్‌ను కూడా మార్చుకున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.

వీళ్లూ వస్తున్నారు..

ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో విడుదలకు సమాయత్తమవుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాలు చాలానే ఉన్నాయి. ఈనెలలోనే విష్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో, సుధీర్‌బాబు 'హరోం హర'తో, రాకేశ్ వర్రె 'జితేందర్ రెడ్డి'తో రాబోతున్నారు. ఈ మూడు 1980ల నేపథ్యంలో సాగే ఆసక్తికర కథాంశాలతోనే ముస్తాబయ్యాయి. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న పీరియాడిక్ సినిమాల్లో బాలకృష్ణ చిత్రం ఒకటుంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా 80ల నేపథ్యంతో ముడిపడి ఉన్న యాక్షన్



కథాంశంతోనే తెరకెక్కుతోంది. ఇక నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' చారిత్రక కథాంశంతో ముడిపడి ఉన్న సినిమా కాగా.. 'ది ఇండియా హౌస్' స్వాతంత్ర్యానికి పూర్వం సాగే కథతో తెరకెక్కనుంది. శర్వానంద్ హీరోగా అభిలాష్ రెడ్డి రూపొందిస్తున్న స్పోర్ట్స్ డ్రామా కూడా పీరియాడిక్ టచ్ ఉన్న చిత్రమే.

# సెంచరీ కొడతాననుకున్నా

'హీరామండీ: ది డైమండ్ బజార్' నాయిక రిచా చద్దా రికార్డు కొట్టింది. ఆ వెబ్‌సిరీస్‌లో ఒక నృత్య సన్నివేశం కోసం ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 99 రీటేక్‌లు తీసుకుందట. ఈ విషయాన్ని ఆమే ఓ టాక్ షోలో స్వయంగా వెల్లడించింది. 'ఒక పాటలో అదితీరావ్ హైదరీ, సోనాక్షి సిన్హాలతో కలిసి డ్యాన్స్ చేయాల్సిన సందర్భం అది. వాళ్లు 13, 14 టేక్‌లతో ఓకే అయ్యారు. నాది మాత్రం ఎంతకీ ఓకే కావడం లేదు. చేసినకొద్దీ చేయిస్తూనే ఉన్నారు. చూస్తుంటే సెంచరీ కొడతానేమో అనిపించింది. 200-300 మంది డ్యాన్సర్ల మధ్య అన్ని టేకులు తీసుకోవడం చాలా ఇబ్బందిగా అనిపించింది. మొత్తానికి 99వ షాట్‌తో ఓకే చెప్పారు దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ సర్. దాంతో 'హమ్మయ్యా' అనుకున్నా. షూటింగ్ మొత్తంలో దాన్నే నా ఉత్తమ, అధ్వానమైన రోజుగా చెప్పొచ్చు' అంటూ.. తను పాట కోసం పడ్డ పాట్లు వివరించింది. నెట్‌ఫ్లిక్స్ ఈ క్లిప్‌ని 'ఎక్స్'లో పంచుకుంది.





# అవకాశం వస్తే వదులుకోను

సినీ తారల్లో ఇదివరకు చాలామంది డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యానని చెప్పేవాళ్లు. నవతరం కథానాయిక శ్రీలీల మాత్రం డాక్టర్, యాక్టర్ ఈ రెండు వృత్తుల్నీ నాకు నేనుగానే ఎంచుకున్నా అంటోంది. "మా ఇంటి వాతావరణం ప్రభావమో ఏమో... పాఠశాల రోజుల్లోనే పెద్దయ్యాక వైద్యురాల్ని కావాలని నాకు నేనుగా నిర్ణయం తీసేసుకున్నా. ఆ దిశగానే నా చదువులు సాగాయి. ఇక నటన అంటారా? నాకు చిన్నప్పట్నుంచీ నాట్యంలో ఉన్న ప్రవేశం నన్ను వేదికలెక్కించింది. ఆ ప్రతిభే నటనవైపూ తీసుకొచ్చింది. ఈ రెండు వృత్తుల ప్రయాణం వేర్వేరుగా అనిపించినా... రెండు కూడా ప్రజలతో ముడిపడినవే కదా. అందుకే రెండింటిపైనా నాకు ఒకే రకమైన ప్రేమ ఉంటుంద"ని చెప్పుకొచ్చింది శ్రీలీల. రొమాంటిక్ ప్రేమకథలన్నా, పీరియాడిక్ కథలన్నా అమితమైన ప్రేమ అని, వాటిల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని చెప్పింది శ్రీలీల.

# పల్లెటూరి.. 'వీర ధీర శూరన్'


విలక్షణ నటుడు విక్రమ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'వీర ధీర శూరన్'. దుషారా విజయన్ ఆయనకు జోడీగా నటిస్తోంది. ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఎస్‌యూ అరుణ్‌కుమార్ దర్శకుడు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా సాగుతోంది. తాజాగా ఈ సినిమాలోని ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో ఓ మోటార్‌సైకిల్ మోపెడ్‌పై కూర్చున్న విక్రమ్, దుషారాలు పల్లెటూరి ఆహార్యంలో ఆసక్తికరంగా కనిపిస్తున్నారు. హెచ్ఆర్ పిక్చర్స్ పతాకంపై రియా శిబు నిర్మిస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఇంకా ప్రకటించాల్సి ఉంది.



# నాకు తప్ప వారందరికీ వివాహమైంది: సోనాక్షి సిన్హా

బాలీవుడ్ తారలు సోనాక్షి సిన్హా మనీషా కొయిరాలా , రిచా చద్దా, సంజీదా షేక్, షర్మిన్ సెగల్, అదితి రావు హైదరి ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్‌సిరీస్ 'హీరామండి' ప్రచారంలో భాగంగా టీమ్ 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో'లో పాల్గొని సందడి చేసింది. ఈ క్రమంలోనే పెళ్లి ప్రస్తావన రాగా సోనాక్షి నవ్వులు పంచారు. 'అలియా భట్, కియారా అడ్వాణి కూడా మ్యారేజ్ చేసుకున్నారు?' అని సోనాక్షిని ఉద్దేశిస్తూ హోస్ట్ కపిల్ శర్మ అడిగారు. దానికి ఆమె బదులిస్తూ.. 'వివాహ బంధంలోకి అడుగుపెట్టేందుకు నేను ఎంతగా ఎదురుచూస్తున్నానో మీకు తెలుసు కదా' అని అన్నారు. "ఎప్పుడో ప్రారంభించిన హీరామండి' చిత్రీకరణ పూర్తయింది. ప్రేక్షకుల ముందుకొచ్చింది. కానీ, నాకింకా పెళ్లి కాలేదు (నవ్వుతూ). నేను తప్ప ఈ సిరీస్‌లో కీలక పాత్రలు పోషించిన వారంతా వివాహితులే'' అని చమత్కరించారు.

స్వాతంత్ర్యానికి ముందు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఉన్న వేశ్యావాటిక హీరామండిలో జరిగిన పలు సంఘటనల ఆధారంగా ప్రముఖ



దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ఈ సిరీస్‌ని రూపొందించారు. ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' )లో స్ట్రీమింగ్ అవుతోంది.

## టాప్ 10 సురక్షిత నగరాలు..
# హైదరాబాద్ కు దక్కని చోటు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 8 :**

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సురక్షిత దేశాలు, నగరాలు 2025 జాబితాను నంబియో సేఫ్టీ ఇండెక్స్ విడుదల చేసింది. అందులో భారత్ కు చెందిన 10 నగరాలు కూడా ఉన్నాయి. భారత్ కు చెందిన సురక్షిత నగరాల్లో మంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఢిల్లీ అట్టడుగున ఉంది. గుజరాత్ లోని వడోదర, అహ్మదాబాద్, సూరత్ నగరాలు కూడా జాబితాలో స్థానం సంపాదించుకున్నాయి. టాప్ 10 జాబితాలో హైదరాబాద్ కు చోటు దక్కకపోవడం గమనార్హం. ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో ఇండియా 67వ స్థానంలో నిలిచింది.

| సిటీ | ఇండియా ర్యాంక్ | ప్రపంచ ర్యాంక్ |
|---|---|---|
| మంగళూరు | 1 | 49 |
| వడోదర | 2 | 85 |
| అహ్మదాబాద్ | 3 | 93 |
| సూరత్ | 4 | 106 |
| జైపూర్ | 5 | 118 |
| నవీ ముంబై | 6 | 128 |
| తిరువనంతపురం | 7 | 149 |
| చెన్నై | 8 | 158 |
| పూణె | 9 | 167 |
| చండీగఢ్ | 10 | 175 |

## జాతికి సవాలు విసురుతున్న
# బాలకార్మిక వ్యవస్థ..

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 8 :**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అసలు సాధ్యం కాదా..? అనేది జవాబులేని ప్రశ్నగా మారిపోయింది.. దురదృష్టం ఏమిటంటే బాలకార్మిక సమస్య ఇప్పటికీ జాతిని సవాలు చేస్తోంది.. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం వివిధ చర్యల్ని చేపడుతూనే ఉంది. అయితే ఇది సామాజిక, ఆర్థిక సమస్యతో ముడిపడి వుండడం వలన, దారిద్ర్యంతో, నిరక్షరాస్యతతో కూడినది అయినందువల్ల ఇప్పటికీ సమాజంలోని అన్ని వర్గాల వారికి సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడానికి పటిష్టమైన చట్టాలు ఇంకా రావాలి ఆ దిశగా ఏర్పాట్లు జరగాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉంది..



బాల కార్మిక వ్యవస్థను గురించి అధ్యయనం చేసి చేపట్టవలసిన చర్యలను సిఫారసు చేయమని 1979లో గురుపాదస్వామి ఆధ్వర్యంలో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమస్యను కూలంకషంగా అధ్యయనం చేసి కొన్ని వివరణాత్మకమైన సిఫారసులను కూడా ఆ కమిటీ చేసింది. దారిద్ర్యం కొనసాగుతున్నంత వరకూ బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం అసాధ్యమని తేల్చారు.. దాన్ని చట్టపరంగా నిర్మూలించడమనేది ఆచరణ సాధ్యం కాదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎక్కడైతే బాలకార్మిక వ్యవస్థ తీవ్రస్థాయిలో ఉందో ఆయా ప్రాంతాలలో దానిని నిర్మూలన చేసే ప్రయత్నం చేయడమే కర్తవ్యమని.. వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే కార్యక్రమం చేపట్టాలని కమిటీ సూచించింది.. పనిచేసే పిల్లల సమస్యల్ని భిన్న కోణాల నుంచి అధ్యయనం చేయాలని కూడా తేల్చి చెప్పింది..

గురుపాదస్వామి సిఫారసుల ఆధారంగా బాలకార్మిక వ్యవస్థ నిషేధం నియంత్రణ అనే చట్టం 1986 లో సిద్ధం చేశారు. కొన్ని ప్రమాదకరమైన వృత్తులను, పరిశ్రమలనూ గుర్తించి వాటిలో పిల్లలు పనిచేయడం నిషేధించింది. మరి కొన్నింటిలో పనిచేసే పరిస్థితుల్ని చట్ట ప్రకారం నియంత్రించడానికి ఏర్పాట్లు చేశారు. ఆ చట్ట ప్రకారం బాలకార్మిక సాంకేతిక సలహా సమితిని ఏర్పాటు చేసి ప్రమాదకరమైన వృత్తులను, పరిశ్రమలను గుర్తింపజేసి జాబితాను విస్తరింప చేశారు.

ఈ చట్టరీత్యా చర్యల ఆధారంగా బాలకార్మిక వ్యవస్థపై ఒక జాతీయ విధానాన్ని 1987లో రూపొందించారు. దీని ప్రకారం క్రమంగాను ఒక పద్ధతి ప్రకారం ఆయా ప్రమాదకరమైన వృత్తుల్లో పని చేసే పిల్లలకు మొట్ట మొదట పునరావాస సదుపాయం కల్పించారు. బాలకార్మికుల జానాభా లెక్కలు తీయడానికి ఏర్పాట్లు కూడా చేశారు.

**ఇందులో ముఖ్యమైనది బ్రిడ్జి కోర్సులు :**

ఎమ్.వి.ఫౌండేషన్ వారు మరొక విధమైన ఏర్పాటు చేశారు. బడి మానేసిన పిల్లలకు ప్రత్యేకంగా వసతి గృహాలు ఏర్పాటు చేసి, వారికి విద్యాబుద్ధులు చెప్పి మామూలు పాఠశాలల్లో బాలకార్మికులు వయసుకు తగిన తరగతుల్లో ప్రవేశించుటకు ఏర్పాట్లు చేశారు. బాలకార్మికులు సజావుగా మామూలు పాఠశాలల్లో చేరడంలో ఈ విధానం చాల జయప్రదమైంది. దీనిని కొన్ని స్వచ్ఛంద సంస్థలు చేపట్టి కొనసాగించడం గమనార్హం.

**బాలకార్మిక వ్యవస్థకు అనేక కారణాలు :**

జాతీయ అంతర్జాతీయ సంయుక్త బాలల అత్యవసర నిధి వారి అంచనాప్రకారం బాలలు పనులలోకి నెట్టబడుతున్నారు. ఎందుచేతనంటే వారు సులువుగా దోపిడికి గురౌతారు. బాలలు విరుద్ధమైన, వారి వయస్సుకు సంబంధం లేని పనులు చేయుటకు సాధారణంగా మొట్టమొదటి కారణం పేదరికం. జనాభా పెరుగుదల, చౌకైన పనివారు, చట్టాలను అమలుపరచనందు వల్ల, తల్లి తండ్రులు తమ పిల్లలను బడికి పంపుటకు ఇష్టపడకపోవడము.. పిల్లలను పనికి పంపితే తమ ఆర్థికపరిస్థితి మెరుగవుతుందనే ఉద్దేశంతో.. గ్రామీణప్రాంతాలలోని అతిపేదరికం కూడా బాలకార్మిక వ్యవస్థకు కారణాలు. పిల్లలు పనికి వెళ్తేనే ఆ కుటుంబానికే జీవనాధారమైనపుడు ఎవరు మాత్రం ఏమి చేయగలరు? అనే ప్రశ్న ఉత్పన్నం కాక మానదు..

*** అసలు ఏమి చేస్తే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించబడుతుంది? :**

బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకై డబ్భైఆరు బాలకార్మిక పథకాలతో 1,50,000 బాలలకు, జాతీయబాలకార్మిక పథకంలో మంజూరు చేయబడ్డాయి. సుమారు 1,05,000 పిల్లలు ప్రత్యేక బడులలో చేర్పించబడ్డారు. బాలకార్మిక మంత్రిత్వ శాఖ ప్రణాళికాసంఘాన్ని సుమారు 1500 కోట్ల రూపాయలతో ప్రస్తుతం 250 జిల్లాలకు బదులుగా 600 జిల్లాలకు జాతీయబాల కార్మిక పథకంలో విస్తరించుటకుగాను మంజూరు చేయమని అడిగింది. 57 అతి ప్రమాదకర పరిశ్రమలలో పనిచేయుచున్న బాలలు, హొటళ్ళు, ఇళ్ళల్లో పనిచేయుచున్న అంటే 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలు ఈ పథకంలో చేర్పించబడ్డారు. ప్రభుత్వ పథకాలైన అందరికీ విద్యావిధానం అంటే సర్వ శిక్షాభియాన్ కూడా అమలు చేయబడుతోంది..

*** అసలు బాలల హక్కులు ఏమిటి..?**

18 సంవత్సరాలలోపు బాలందరికీ ఈ హక్కులు వర్తిస్థాయి. సమానత్వం, కులం, మతం, జాతి, భాష, ఆడ, మగ, పుట్టుక ప్రదేశం వంటి ఏ విధమైన వివక్షను ఎవరి పట్లను చూపరాదు. బాలల ప్రయోజనాలు బాలల హక్కుల కార్యా చరణను చేపట్టినప్పుడు వారి సంపూర్ణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలి. హక్కుల అమలుకై తీర్మానాలు, గుర్తించిన హక్కుల అమలుకి శాసన పరమైన, పాలనా పరమైన కార్యక్రమాలు చేపట్టాలి. అవసరమైతే అంతర్జాతీయ సహకారం తీసుకోవాలి. బిడ్డ పుట్టగానే పేరు, జాతీయత కలిగి వుండటం, తల్లి దండ్రలతో కలిసి జీవించడం బాలల హక్కు. బాలలను అక్రమంగా రవాణా చేయడం, వ్యభిచార వృత్తి లో దించడం, జీతాలకు పెట్టడం నేరం. బాలలు వారి అభిప్రాయాలను పాటలు, బొమ్మలు, ఆటలు, రచనల ద్వారా వ్యక్తం చేయవచ్చు. బాలలు తమకు నచ్చిన మతాన్ని ఆచరించవచ్చు.. తమ వృద్ధికై సంఘాలు ఏర్పాటు చేసుకోవచ్చు.

బాలలకు విజ్ఞానాన్ని అందిచడానికి ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు బాలల రక్షణకై శిశు సంరక్షణాలయాలు నిర్వహించాలి. తల్లి దండ్రులు ఇద్దరూ పనుల్లోకి వెళ్ళినట్లయితే ఆబాలల బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి. పిల్లలను ఎవరైనా హింసించినా, దౌర్జన్యం చేసినా, వేధించినా నేరం. బాలల్ని రక్షించేందుకు ప్రభుత్వాలు చట్టాలు చేయాలి. శరణార్థులుగా మారిన బాలలకు మానవతతో సాయం చేయాలి. మానసికంగా, శారీరకంగా వికలాంగులైన వారి వృద్ధికి, వారిలో ఆత్మ విశ్వాసం పెంపుదలకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

బాలలు ఆరోగ్యంగా జీవించే హక్కు వుంది, సామాజిక భద్రత పొందే హక్కు కూడా వుంది. ఉచిత నిర్బంధ విద్యను పొందడం బాలల హక్కు. బాలలకు విశ్రాంతిగా వుండే హక్కువుంది. ఆటలు వినోద కార్యక్రమాల్లో పాల్గొనే హక్కువుంది. ప్రమాదకరమైన పనులు గనుల్లో, పేలుడు పదార్థాల తయారీలో, హోటళ్ళలో బాలల్ని పని చేయించరాదు. మాధక ద్రవ్యాల నుండి బాలలను దూరం చేయాలి. వారికి అందుబాటులో వుంచడం, వారి ద్వారా తెప్పించు కోవడం నేరం.

బాలల్ని నిర్బంధించరాదు. లైంగిక ధూషణ చేయరాదు. బాలల సంక్షేమానికై దోపిడి ఏ రూపంలో వున్నా ప్రభుత్వాలు నిషేధించాలి. 18 సంవత్సరాలలోపు వయస్సు బాలల్ని విడుదల చేయటానికి వీలులేని నేరాలకు ఉరి శిక్షగాని, యావజ్జీవ శిక్షగాని విధించరాదు. దేశంలో గాని, అంతర్జాతీయంగా గాని బాలలకు ఇంత కంటే మెరుగైన హక్కులను అందించే చట్టాలు ఉంటే ఆ హక్కులను పొందటానికీ బాలలకు హక్కు ఉంది. ఇవి బాలల హక్కులపై ఐక్య రాజ్యసమితి ఒడంబడిక యొక్క సంక్షిప్త రూపం.

*** ఇక భారత దేశంలో పిల్లల స్థితిగతులు ఎలా ఉన్నాయంటే :**

దేశంలో పుట్టిన 12 మిలియన్ల బాలికల్లో 3 మిలియన్ల మంది తమ 15వ పుట్టిన రోజును, ఒకమిలియన్ మంది తమ మొదటి పుట్టిన రోజును జరుపుకోకుండానే మరణిస్తున్నారు, లింగ వివక్షణ వల్ల ప్రతి ఆరుగురిలో ఒక బాలిక చావుకి గురవుతుంది. 50 శాతం బాల బాలికలకు పోషకాహారం అందడం లేదు. బాలురలో 5 గురిలో ఒకరు, బాలికలలో ఇద్దరిలో ఒకరు పోషకాహారం పొందడం లేదు. ఇక 2 ఏళ్ల వయస్సు లోపు శిశువులలో 58శాతం మందికి పూర్తిగా వాక్సినేషన్ అందడం లేదు. 24శాతం పిల్లలకి ఎలాంటి వాక్సినేషన్ ఇవ్వలేదు. దేశంలో 60 శాతం పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. దేశంలోని వ్యాపార లైంగిక వృత్తుల్లో 40శాతం బాల బాలికలే.

''ఇంటర్ నేషనల్ సెంటర్ ఆన్ లేబర్'' నివేదిక ప్రకారం దేశంలో 25 మిలియన్లు నుంచి 30 మిలియన్ల వరకు బాల కార్మికులున్నారు. దేశంలో 50 శాతం బాలలు పాఠశాలలకే వెళ్ళడంలేదు. ఇలా చెప్పుకొంటూ పోతేదేశంలో బాలల జీవితం కన్నీటిమయం.

*** అందరూ స్పందించాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " వేడుకుంటోంది.. :**

నేటి బాలలే రేపటి పౌరులు. నవభారత నిర్మాతలు. ఈ మాటలు వినడానికి ఎంతో వింపుగా వున్నాయి. కాని ఇప్పుడు చర్చించిన స్థితిగతులు పరిశీలిస్తే రేపటి పౌరులకు మనం ఇస్తున్న ప్రోత్సాహం ఇదా? అని ఆలోచించక తప్పదు. ప్రపంచంలో మరే దేశంలో లేనంత పెద్ద సంఖ్యలో పిల్లలున్న దేశం మనదే. దేశంలో నేడు 18 సంవత్స రాలలోపు వున్న వారి సంఖ్య 45 కోట్లు. ఇటువంటి యవతరాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచి, ఆరోగ్యకరమైన పౌరులుగా తీర్చి దిద్దాల్సిన భాధ్యత అందరిపై ఉన్నది. ముఖ్యంగా తల్లి దండ్రులు తమ బిడ్డలకు సకాలంలో వాక్సినేషన్ ఇప్పించాలి. విద్యను అందించాలి. అదే విధంగా ప్రభుత్వం కూడా ఆర్యోగ్య, విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలి. సమాజంలోని అందరూ బాలల సంక్షేమం తమ సంక్షేమంగా భావించి సంవత్సరంలో ఒక్కరోజు తమ సంపాదనను పిల్లల సంక్షేమానికి విరాళంగా ఇవ్వాలి. 'నేటి బాలలే రేపటి పౌరులు'' అనేది నినాదం కాకుండా విధానంగా మారితే దేశంలో బాలల జీవితం ఆనందదాయకం. మరి ఆరోజుకై అందరం స్పందిద్దాం.. చేయూత నిద్దాం.. అంతేగానీ పిల్లలకు ఓట్లు లేవుకదా.? వీరివల్ల మనకేమిటి లాభం అని రాజకీయ నాయకులు అనుకోరాదు.. రేపటి రోజు వారే మీ భవిష్యత్తును నిర్ణయిస్తారు అన్న వాస్తవాన్ని గ్రహించాలి..

## కమీషన్ల కోసమే
# కాళేశ్వరం నిర్మాణం




**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 8 :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడిరచారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

# అమెరికాకు భారత్ భారీ షాక్ కీలక ఆయుధ ఒప్పందాలకు బ్రేక్!

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 8 :** అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలను భారత్ తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా భారీ సుంకాలను విధించడంతో, ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ 'రాయిటర్స్' కథనం పేర్కొంది. ' ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తీసుకున్న ఈ అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) విలువైన రక్షణ ఒప్పందాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ ట్యాంక్ క్షిపణులతో పాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ8I గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన చర్చలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో పర్యటించాల్సి ఉండగా, ఆ పర్యటన కూడా రద్దయినట్టు సమాచారం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంగా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దీంతో మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. అయితే, ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని భారత్ పేర్కొంది. అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత వర్గాలు తెలిపాయి. అయితే, ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతానికి ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఓ భారత అధికారి తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్, సంప్రదాయంగా రష్యాపై ఆధారపడినా, ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy